
# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 29-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:162 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మోదీ ఎందుకు ఇలా చేస్తున్నారో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాలను తగ్గించుకునే అవకాశం భారత్ కు ఇప్పటికీ ఉందని వైట్ హౌస్ సలహాదారు, ఆర్థిక వేత్త పీటర్ నవారో పేర్కొన్నారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపేసిన మరుసటి రోజే అదనపు సుంకాలు రద్దు చేస్తామని చెప్పారు. ఇక దీనిపై నిర్ణయం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ పరిణతి చెందిన నాయకుడని కీర్తిస్తూనే ఆయన ఎందుకు ఇలా చేస్తున్నారో అంతుబట్టడం లేదని నవారో విమర్శించారు.




విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కారు

## మరో షాక్

- అమెరికాలో 'డ్యురేషన్ ఆఫ్ స్టే' కుదించే ప్రతిపాదన
- నాలుగేళ్లకు మించి ఉండకుండా కట్టడి చేయనున్న ట్రంప్
- విద్యార్థుల వీసాల్లో కీలక మార్పులకు ప్రయత్నాలు



అమెరికాలో చదువుకుంటున్న, ఉన్నత చదువుల కోసం ఆ దేశానికి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా.. తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది.

టెక్స్‌టైల్ రంగానికి

## కేంద్రం ఊరట

**పత్తి దిగుమతులపై సుంకం మినహాయింపు పొడిగింపు**

- ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు కొనసాగనున్న రద్దు
- 11 శాతం దిగుమతి సుంకం నుంచి పరిశ్రమకు ఉపశమనం
- తయారీదారులతో పాటు వినియోగదారులకూ ప్రయోజనం
- జులైలో 5.3 శాతం మేర పెరిగిన టెక్స్‌టైల్ ఎగుమతులు



దేశీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగించింది. ఈ మేరకు గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో టెక్స్‌టైల్ తయారీదారులతో పాటు వినియోగదారులకు కూడా ప్రయోజనం చేకూరనుంది.భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు పత్తి లభ్యతను పెంచడం, ముడిసరుకు ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి సెప్టెంబర్ 30తో ముగియనున్న ఈ మినహాయింపును, ఎగుమతిదారులకు మరింత మద్దతు ఇచ్చేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) త్వరలోనే జారీ చేయనుంది.ఈ మినహాయింపులో 5 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ), 5 శాతం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ (ఏఐడీసీ)తో పాటు వాటిపై విధించే 10 శాతం సోషల్ వెల్ఫేర్ సర్‌చార్జ్ కూడా ఉన్నాయి. దీంతో మొత్తం 11 శాతం సుంకం భారం పరిశ్రమపై తగ్గనుంది. ఈ నిర్ణయం వల్ల నూలు, వస్త్రాలు, దుస్తుల తయారీ వంటి అన్ని విభాగాల్లో ఉత్పత్తి ఖర్చులు తగ్గి పరిశ్రమకు ఉపశమనం లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

వర్షాలు, వరదల పరిస్థితి, సహాయక చర్యలపై

## సీఎం సమీక్ష..

**రాష్ట్రంలో వర్షాలు, వరదల పరిస్థితి, సహాయక చర్యలపై సీఎం సమీక్ష**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో(వర్షాలు, వరదల పరిస్థితి, సహాయక చర్యలపై సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కతో సమావేశమైయ్యారు. వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాత్రి నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి, మెదక్ జిల్లాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. రెండు జిల్లాల్లోని అన్ని జలాశయాలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో ఒక రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. భారీ వర్షాల ప్రభావం కారణంగా కామారెడ్డి, నిజామాబాద్ మార్గం వైపు వెళ్లే అన్ని రైళ్లను నిలిపివేశారు. కామారెడ్డి –హైదరాబాద్ మధ్య ఉన్న జంగంపల్లి వద్ద ఉన్న జాతీయ రహదారిపై భారీ వరద నీరు చేరడంతో ఆ రహదారిని మూసివేశారు. కామారెడ్డిని కలిపే హైవేపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు.

ప్రకాశం బ్యారేజీకి మళ్లీ

## భారీగా వరద

- ప్రకాశం బ్యారేజీకి ఇన్ ఫ్లో 3.13 లక్షల క్యూసెక్కుల వరద నీరు
- 69 గేట్లను పూర్తిగా ఎత్తి మొత్తం వరద నీరు దిగువకు విడుదల
- లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



ఆగస్టు28,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీని ఫలితంగా వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇరు తెలుగు రాష్ట్రాల్లోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వరద నీటితో కృష్ణా, గోదావరి నదులు ఉరకలెత్తుతూ సముద్రంలో కలుస్తున్నాయి.

మోదీ ఓట్ల దొంగతనానికి

## పాల్పడ్డారు

- బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'
- బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్లు తొలగించారని రాహుల్ ఆరోపణ
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని వ్యాఖ్య



ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని, ఇది ఓట్ల దొంగతనం కిందకే వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోనూ ఇదే విధంగా చేశారు.



ఉప్పొంగుతున్న

## జంపన్న వాగు

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలు నీట మునిగాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి వాగులు పొంగుతున్నాయి. ములుగు జిల్లాలోని మేడారం వద్ద జంపన్న వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వంతెనను ఆనుకొని వరద ప్రవాహం కొనసాగుతోంది.

## అమీర్‌పేటలో అగ్నిప్రమాదం

- అమీర్ పేటలోని బాలాజీ నెయ్యి దుకాణం నుంచి ఎగసిపడిన మంటలు
- మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- పక్కనే ఉన్న ఎంబ్రాయిడరీ షాపులోకి మంటల వ్యాప్తి



హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మెట్రో పిల్లర్ 1444 వద్ద గల బాలాజీ నెయ్యి దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీనితో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మూడు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో దుకాణంలో ఎంతమంది ఉన్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. మంటలు తీవ్రంగా ఎగసిపడటంతో పక్కనే ఉన్న ఎంబ్రాయిడరీ షాపుకు కూడా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఆ దుకాణంలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదానికి గల కారణాలు, నష్టం ఎంత వాటిల్లిందనే వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## వరద బీభత్సం..

**రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన**

- తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు
- సహాయక చర్యల కోసం రంగంలోకి భారత సైన్యం
- కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో చిక్కుకున్న 30 మంది
- బాధితుల రక్షణకు వాయుసేన హెలికాప్టర్ ఏర్పాటు



హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెపుతాం) తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వరదలకు దారితీశాయి. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరద నీటిలో సుమారు 30 మంది చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను పంపాలని ఆదేశాలు జారీ చేశారు.బండి సంజయ్ నేరుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని అధికారులకు తక్షణ ఆదేశాలు అందాయి. ఫలితంగా, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన హెలికాప్టర్ సిద్ధమైంది.మరోవైపు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వరద పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

వరద ముంపు ప్రాంతాలను

## పరిశీలించిన కేటీఆర్

- భారీ వర్షాలతో దెబ్బతిన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో కేటీఆర్ పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించనున్న కేటీఆర్
- పర్యటనకు ముందే బీఆర్ఎస్ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహణ
- సహాయక చర్యల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపు



ఆగస్టు28,(నిజం చెపుతాం) రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితమైన సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో పర్యటించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయలుదేరారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలించి, బాధితుల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు.పర్యటనకు బయలుదేరడానికి ముందు కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్లిష్ట సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధితులకు అండగా నిలవాలని ఆయన ఆదేశించారు

హిమాచల్‌లో

## జల ప్రళయం

- హిమాచల్ ప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం
- ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310కి చేరిన మృతుల సంఖ్య
- రూ.2,62,336 లక్షలకు పైగా ఆస్తి నష్టం అంచనా
- రెండు జాతీయ రహదారులతో సహా 582 రోడ్లు మూసివేత



హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు సృష్టిస్తున్న విలయం అంతా ఇంతా కాదు. కుంభవృష్టి, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో రాష్ట్రం అతలాకుతలమవుతోంది. ఈ ఏడాది జూన్ 20న వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది

# భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదు,**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 28 (నిజం న్యూస్)వాతావరణ సూచన ల మేరకు జిల్లాలో ఈరోజు భారీ వర్షం సూచన ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, క్షేత్రస్థాయిలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, సూచించారు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, పట్టణాలు, గ్రామాలలో వర్ష సూచనలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు విస్తృత ప్రచారం (టామ్ టామ్) సోషల్ మీడియా, స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందించి అప్రమత్తత చేయాలన్నారు,ఎలాంటి పశు సంపద, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని అన్నారు, అధికారులు ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు,అవసరమున్న చోట విపత్తుల నివారణ సిబ్బంది, రెవెన్యూ ,పోలీస్, గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బంది యొక్క సేవలు వినియోగించుకోవాలి,జిల్లాలో భారీ వర్షాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో ఈరోజు ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ఈసం రామస్వామి

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 28(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆగస్టు 28, 2025న ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి రోగులను ప్రత్యక్షంగా కలసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తున్నందున ప్రజలకు సమయానుసారంగా వైద్యం అందుతున్నదా లేదా అనే అంశంపై వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామపంచాయితీల్లోని సబ్ సెంటర్లు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుల్ని కోరారు.డాక్టర్ మురళి, స్టాఫ్ నర్స్ మమతతో సమావేశమై ప్రజలకు వైద్య



సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యదర్శి పెండపట్ల లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు ను,సందర్శించిన శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్





రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అంతర్గం మండలంలోని, ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోవడంతో,62 గేట్లు ఉండగా..40 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు..3.5 మీటర్ల నీటి ఎత్తు నమోదు కాగా,దాదాపు7లక్షల క్యూసెక్ల నీరు ఇన్ఫ్లో వస్తుండగా,6.5 లక్షల క్యూసెక్ల నీటిని ఔట్ఫ్లో ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమావేశమై,నీటి పరిస్థితులు మారుతున్న ప్రతిసారీ ప్రజలకు,గ్రామ పంచాయతీలకు, సంబంధిత విభాగాల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.అలాగే వరుసగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదీ తీర ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ విభాగల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఉచిత విద్యుత్

**- పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 28 (నిజం న్యూస్) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని తలపించే లా జలియన్వాలాబాగ్ ఉద్యమాన్ని మరిపించేలా బషీర్ బాగ్ లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఎర్రజెండా ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటంలో కమ్యూనిస్టు కార్యకర్తలపై చంద్రబాబు ప్రభుత్వం పాశవీకంగా జరిపిన పోలీస్ కాల్పుల్లో అమరులైన కమ్యూనిస్టు యోధుల త్యాగ ఫలితంగానే ఉచిత విద్యుత్ అమలవుతుందని రాబోయే కాలంలో హక్కుల కోసం పోరాటాలు మరింత ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ లో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం అధ్యక్షతన నిర్వహించగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ లో భాగంగా ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజు 2000 సంవత్సరం ఆగస్టు 28న 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఎం అగ్ర బాగానే ఉండి విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా హైదరాబాదులో మహా ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు జరిపిన కాల్పుల సిపిఎం కార్యకర్తలు ముగ్గురు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి అమరులు అయ్యారని అన్నారు. వారి మృతదేహాలు నెత్తురు మడిలో తేలియాడుతుండగా మొక్కవోని ధైర్యంతో వెన్ను చూపకుండా కార్యకర్తలు ఉద్యమించారని అన్నారు. బషీర్బాగ్ ఉద్యమంలో చంద్రబాబు ప్రభుత్వం అమానుషంగా ముళ్లకంచెలు వేసి గుర్రాలతో తొక్కించి వాటర్ క్యాన్లు ప్రయోగించి లాటి చార్జ్ చేసి వందలాది మందిని వికలాంగులుగా మార్చిందని అన్నారు. అప్పటివరకు ఉన్న పాలకులు పరిశ్రమలకు వ్యవసాయ రంగానికి వేరువేరు స్లాబులలో విద్యుత్ చార్జీలను అమలు చేసే విధానం ఉండగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలో భాగంగా పేదలపై పై భారం మోపేందుకు సిద్ధమైందని అన్నారు. విద్యుత్ సంస్థల మూడు ముక్కలు చేసి ప్రైవేట్ పరం చేశారని అన్నారు. ఈ పరిణామం పేదలకు రైతాంగానికి గుదిబండగా మారిందని అన్నారు. వ్యవసాయ రంగంలో ప్రాజెక్టులు, పంట కాలువలు లేకుండా కేవలం బోరుబావులు, విద్యుత్ పంప్ సెట్ లపైనే ఆధార పడే రైతాంగానికి విద్యుత్ ఛార్జీల పెంపు మోయలేని భారంగా మారింది అన్నారు. విద్యుత్ సంస్కరణలు పేదల జీవితాల్లో అత్యంత ప్రమాదకరంగా మారాయని అన్నారు. బంగారం కూరగాయల వరకు బార్బర్ ల్యాండ్రీ షాపులు కార్పొరేట్ల చేతుల్లోకి పోయాయని మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ గుదిబండగా మారిందని అన్నారు. దేశంలో 1991లో ప్రైవేటీకరణ ప్రారంభం కాగా 1996 నుంచి వేగవంతం అయ్యాయని ప్రజల జీవితాలు కల్లోలంగా మారే పరిస్థితి దాపురించడంతో తొమ్మిది వామపక్ష పార్టీల నాయకత్వంలో అప్పటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాఘవులు నేతృత్వంలో ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యమానికి భారీగా స్పందన వచ్చిందని అన్నారు. ప్రజలు రోడ్ల మీదకి వచ్చి ధర్నాలు రాస్తారోకలు ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. పేదోడి సొంతమైన ప్రకృతి వనరుల కు కార్పొరేట్లకు కట్టబెడుతూ ఆ సంస్థలో పేదలను కూలీలుగా కార్మికులుగా మార్చి శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.హక్కుల సాధన కోసం పాలకవర్గాలపై బషీర్బాగ్ పోరాట స్ఫూర్తితో పేదలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఐక్యంగా పోరాడాలని సాధారణ ప్రజలకు రాజ్యాధికారం రావాలని అదే కమ్యూనిస్టు లక్ష్యం అన్నారు. ఈ సభలో సిపిఎం నాయకులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సుర్ణపు సోమయ్య, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, చాగంటి భాగ్యమ్మ పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయంలో.. గణపతి పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ తో కలిసి,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..గణపతి నవరాత్రుల శుభ సందర్భంలో..విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి నవరాత్రులలో భాగంగా నిర్వహించిన పూజల్లో..ఎమ్మెల్యే దంపతులు సంప్రదాయబద్ధంగా పాల్గొని,ప్రజల అశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని,రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతి ఇంటా ఆనందం నెలకొనాలని గణనాయకుడిని ప్రార్థించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



# నేత్రదానం చేయండి మరణానంతరం జీవించండి..

**- నేత్రదానాన్ని ప్రోత్సహించండి అంధులకు వెలుగునివ్వండి**
**- కళ్ళను కాల్చకండి, పూడ్చకండి - నేత్రదానం చేయండి**
**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. రవి రాథోడ్**

మహబూబాబాద్, ఆగస్ట్.28, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)సర్వేంద్రియాణాం నయన%శీ% ప్రధానం” అన్నారు. కంటి చూపు ఒకసారి పోతే తిరిగి రానట్టె, అందువల్ల కంటికి ప్రమాదం జరుగకుండా, జబ్బులు రాకుండా జాగ్రత్తపడాలని, భారతదేశంలో 12 లక్షల మంది కార్నియా ఆంధత్వముతో బాధపడుచున్నారని ఇందులో ఎక్కువ మంది చిన్నపిల్లలున్నారని కార్నియా వల్ల నల్లపాపకు కలుగు అంధత్వము వాటి నివారణ గురించి 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లాలో తేది 25-08-2025 నుండి 08-09-2025 వరకు జరుగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు మన భారత మాజీ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ మరియు సోనియాగాంధీ గారు ఆగష్టు 25 1986 నాడు మొట్టమొదటిసారిగా నేత్రదాన వాగ్దానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచినారని కావున అప్పటి మండి ప్రతి సంవత్సరము మన దేశమంతటా ఈ పక్షోత్సవాలను జరుపుతున్నారన్నారు.ఏ వయస్సు వారైనా మరణించిన “6” గంటల్లోగా నేత్రాలను సేకరించాలని, కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటిశుక్లము ఆపరేషన్ చేయించుకున్న వారయినా నేత్రదానం చేయవచ్చునని ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిపిలిసలు, రక్తక్యాన్సర్, కుష్టురోగులు, ఒళ్లుకాలటం వల్ల మరణించిన వారి కళ్ళు ‘కార్నియల్ గ్రాఫింగ్’కు పనికిరావని కాని




పరిశోధనలకు వాడతారన్నారు మీ ఇంట్లోకాని, బంధువుల్లో కాని ఎవరయినా మరణిస్తే ముందుగా నేత్ర సేకరణ కేంద్రానికి ఫోన్ చేయాలన్నారు. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లని మూసి ఉంచి కంటి రెప్పలపై తడిగుడ్డను కాని గుడ్డపై ఐస్ ముక్కలు గాని ఉంచాలని, తలకింద తలగడనమార్చాలని నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20 నిముషాల లో ప్రక్రియ పూర్తి చేస్తారని అన్నారు. ఆకారంలో ఎలాంటి వికృతము కలుగదు. నేత్రదాన గురించి, నేత్రదాత గ్రహీత గురించి కాని రహస్యంగా ఉంచబడుతుందని నేత్ర సేకరణ నుండి కార్నియా అమర్చే వరకు అంతా ఉచితంగానే నిర్వహించబడుతుందన్నారు.కంటి సంబంధిత వ్యాధులకు సలహాలు, చికిత్స, ఆపరేషన్లు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి, ఆప్తల్మిక్ అధికారులు ఉన్నటువంటి ఆసుపత్రులు/ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు ఉచితంగా లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కల్వర్టులపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలి

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 28: భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లె సోమనపల్లి అంకుశ పూర్ టేకుమట్ల మధ్యలో ఉన్న కల్వర్టుల ద్వారా ప్రజలు ప్రతి వానకాల సీజన్లో టేకుమట్లకు రావాలంటే కల్వర్టుల ద్వారా ప్రవహిస్తున్న వరద నీటిని దాటుకుంటూ రావాల్సిందే టూ వీలర్ వెహికల్స్ గాని ఫోర్ వీలర్స్ వెహికల్స్ గాని, పాఠశాల కి వెళ్లే విద్యార్థులు దాటాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుకోవాల్సిందే, ప్రజలు ప్రతి సంవత్సరం ఎంతో ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి త్వరలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ ఎమ్ఎల్ ఎల్ పార్టీ నాయకులు మారపల్లి



మల్లేష్ విజ్ఞప్తి చేసారు. సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న దీని మీద ఎవరు దృష్టి పెట్టడం లేదు. ఇప్పటికైనా స్పందించి దృష్టి పెట్టి సకాలంలో పనులు మొదలుపెట్టే విధంగా చూడాలని లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలియజేస్తున్నాను

# పాత బిసి కమిటీ హాల్ దగ్గర గణేష్ మండపం



**- శ్రీరామ యూత్ ఆధ్వర్యం లో నిలబెట్టిన గణేష్**

**యూత్**
**- పందెం సుఖేందర్ రెడ్డి విగ్రదాత**
**శ్రీరామయూత్ కమిటీ ఆహ్వానం**

ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం )ఆగస్టు 28ఏదుల మండల కేంద్రంలోని పాత బీసీ సంఘం బిల్డింగ్ దగ్గర శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో నిలబెట్టిన వినాయకుని దగ్గర పందెం సుఖేందర్ రెడ్డి అడిగిన వెంబడే కాదనకుండా నేనున్నాను అంటూ విగ్రహాన్ని ఇప్పించడం జరిగింది. వారికి వారి కుటుంబానికి వినాయకుని ఆశీర్వాదాలు ఉండాలని మా కమిటీ ఆ గణనాథుని వేడుకుంటుంది మునీష్ యాదవ్ ఎరుకలి రఘు మాజీ వార్డ్ నెంబర్ హుస్సేన్ తిరుపతిరెడ్డి జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి కుమ్మరి పెద్ద వెంకటయ్య గున్నమోని బారయ్య గ్రామ పెద్దలు శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో గణేష్ బీసీ కమిటీ హాల్ దగ్గరకు వచ్చినందుకు ఆ గణనాథుడు చల్లగా చూడాలని వేడుకుంటున్నాం

# శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఏదుల గణేష మండపం

**- పందెం సుఖేందర్ రెడ్డి విగ్నేశ్వర యూ తు కమిటీ ఆహ్వానం పలికినారు**

ఏదుల మండలం రిపోర్టర్ నిజం చెపుతాం )ఆగస్టు 28ఏదుల మండలం ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ ఉత్సవాలకోసం శాశ్వత వినాయక మండపం నిర్మాణానికి పందెం సుఖేందర్రెడ్డి తక్షణమే స్పందించి స్పాన్సర్ చేశారు ఈ సందర్భంగా అవసరమైన నిధులను ఆయన శ్రీ విఘ్నేశ్వర యూత్ కమిటీకి అందజేశారు ఈ సంవత్సరానికి అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ గణేశుడు ఆయనకు మరియు ఆయన కుటుంబానికి ఆయురారోగ్యాలు ఆనందం శ్రేయస్సు కలగాలని యూత్ కమిటీ కోరుకుంటున్నారు కొమ్ము నాగయ్య యాదవ్ ఎద్దుల రామచంద్రారెడ్డి తిరుపతి రెడ్డి జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి టాపబీచుపల్లి వాడు నెంబర్ ఊషణ్ జానకి రాముడు యాదవ్ శ్రీ విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు



గణనాథుని వేడుకుంటుంది మాజీవార్డు నెంబర్ ఉ షణ్ తిరుపతిరెడ్డి కుమ్మరి పెద్ద వెంకటయ్య జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి ట ప్ప బీచుపల్లి మునేష్ యాదవ్ పాల్గొన్నారు

**ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం)**

ఆగస్టు 27 ఏదుల మండల కేంద్రంలోని గంట రాముడు ఇంటిదగ్గర శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నిలబెట్టిన వినాయకుని దగ్గర పందెం సుఖేందర్ రెడ్డి అడిగిన వెంబడే కాదనకుండా నేనున్నాను అంటూ విగ్రహాన్ని ఇప్పించడం జరిగింది. వారికి వారి కుటుంబానికి వినాయకుని ఆశీర్వాదాలు ఉండాలని మన కమిటీ ఆ



# అనుమానాస్పదంగా మారిన యువకుడి మృతి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 28 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆనేపురం గ్రామపంచాయతీ పరిధిలోని మేగ్యాతండాకు చెందిన భూక్య వెంకన్న ఆటో నడుపుకుంటూ తన జీవనం కొనసాగిస్తున్నాడు. వెంకన్నకు పదేళ్ల క్రితం వివాహమైంది. ఓ కుమారుడు కుమార్తె కలరు. కొంతకాలంగా భార్యాభర్తలకు మనస్పర్ధలు రావడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళింది. ఈరోజు ఉదయం స్టేజి సమీపంలో ఉన్నటువంటి వెంచర్లో గల ఆటోలో వెంకన్నను గమనించిన స్థానికులు తండావాసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని చూసేసరికి చనిపోయినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు అదనపు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

# డిండి మండల కేంద్రములో ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటన

డిండి ఆగస్టు28, నిజంచెపుతాం: దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ శుక్రవారం రోజున డిండి మండల కేంద్రాములో పర్యటిస్తారని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శాసన సభ్యులు ఉదయం 7 గంటలకు జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి తెలిపారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన జడ్చర్ల యాదవ్ సంఘం నాయకులు

జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీచేసిన గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని జడ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు,ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే విలేకరుల వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు,జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉ పాధ్యక్షుడు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, ప్రభాకర్ లను పూలు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ప్రభాకర్ యాదవ్ మల్లికార్జున్ యాదవ్ సంతోష్ యాదవ్ బి ఆర్ ఎస్ నాయకుడు మేకల శ్రీశైలం యాదవ్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ ట్రెజరర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారులిప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్

జడ్చర్ల ఆగస్టు 28 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ జడ్చర్ల ప్రెస్ క్లబ్లి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు కృష్ణ కి, ప్రధాన కార్యదర్శి సుల్తాన్ కి, ఉపాధ్యక్షులు శేకర్ కి, జాయింట్ సెక్రటరి మల్లేష్ కి,కోశాధికారి ప్రభాకర్ కిలి వారి స్వగృహమున శాలువాలతో, పూల మాలలతో, సన్మానించి కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

ఆలేరు ఆగస్టు 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పురపాలక శాఖ సహకారంతో గురువారం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జనగామ ఉపేందర్ రెడ్డి,పురపాలక శాఖ కమీషనర్ శ్రీనివాస్ పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వన సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుంది.ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి అని పిలుపునిచ్చారు.కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారాం,అధ్యాపకులు,విద్యార్థులు మొక్కల నాటడంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరులకు విప్లవ జోహార్లు

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు.**

నేరేడుచర్ల, ఆగస్టు 28/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగినది ఈరోజు స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు భవనములో విద్యుత్ అమరవీరుల సంస్మరణసభ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని పెరిగిన కరెంటు చార్జీలు చెల్లించలేక ప్రజలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారని బందులు రాస్తారోకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం పెంచిన చార్జీలు తగ్గించకపోతే వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేశారని అయినా దిగి రాన్ని ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందితో 2000 సంవత్సరం ఆగస్టు 28న చలో అసెంబ్లీ పిలుపు ఇచ్చారని ర్యాలీని అడ్డుకున్న పోలీసులు భాష్పవాయువులు ఉపయోగించి నీటి ఫిరంగులు చివరకు తుపాకులతో కాల్పులు జరపగా ఆ



కాల్పుల్లో రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి మరణించారని వారికి విప్లవ జోహార్లు అర్పించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది ఈ సంస్మరణ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి ఎస్.కె ఆఫీస్ గుర్రం ఏసు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాసరావు గుంజ రవీందర్ సత్తార్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత లేని పనులపై బీజేపీ నిరసన

యాదగిరిగుట్ట,ఆగష్టు 28(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్సీ కాలనీ వెళ్లే సీసీ రోడ్డు వర్షపు నీటికి కోతకు గురై ప్రమాదంగా మారింది,రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిపోయాయి. విషయం తెలుసుకున్న బీజేపీ యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించరు.అనంతరం యాదగిరిగుట్ట బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు, కాలనీవాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాణ్యతలేని పనులు చేయడంతో ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైటిడిఏ అధికారులు కమిషన్ కోసం కక్కుర్తి పడి ఇష్టానుసారంగా కాలువ నిర్మాణం పనులు చేశారని అది కూడా అసంపూర్తిగా చేశారన్నారు.గతంలో కూడా అనేక సార్లు రోడ్డు కుంగిపోయిందని,అధికారులు నిమ్మకు నిరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారని గత రెండు సంవత్సరాల నుంచి ఇదే విధంగా జరుగుతుంది కేవలం తాత్కాలిక పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని తక్షణమే శాశ్వత పరిష్కారం చేయాలని లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు.అనంతరం తహసీల్దారుకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యం,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి భానుచందర్, కార్యదర్శి సురేష్,లక్ష్మీనారాయణ, బూడిద శ్రీను, బూడిద నరేష్,మచ్చ గిరి, అజయ్, శ్రీశైలం, వంశీ తదితరులు పాల్గొన్నారు.ం

# నాణ్యత లేని పనులపై బీజేపీ నిరసన





యాదగిరిగుట్ట,ఆగష్టు 28(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్సీ కాలనీ వెళ్లే సీసీ రోడ్డు వర్షపు నీటికి కోతకు గురై ప్రమాదంగా మారింది,రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిపోయాయి. విషయం తెలుసుకున్న బీజేపీ యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించరు.అనంతరం యాదగిరిగుట్ట బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు, కాలనీవాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాణ్యతలేని పనులు చేయడంతో ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైటిడిఏ అధికారులు కమిషన్ కోసం కక్కుర్తి పడి ఇష్టానుసారంగా కాలువ నిర్మాణం పనులు చేశారని అది కూడా అసంపూర్తిగా చేశారన్నారు.గతంలో కూడా అనేక సార్లు రోడ్డు కుంగిపోయిందని,అధికారులు నిమ్మకు నిరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారని గత రెండు సంవత్సరాల నుంచి ఇదే విధంగా జరుగుతుంది కేవలం తాత్కాలిక పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని తక్షణమే శాశ్వత పరిష్కారం చేయాలని లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు.అనంతరం తహసీల్దారుకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యం,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి భానుచందర్, కార్యదర్శి సురేష్,లక్ష్మీనారాయణ, బూడిద శ్రీను, బూడిద నరేష్,మచ్చ గిరి, అజయ్, శ్రీశైలం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి లో 100 వ రోజు ప్రణాళికా కార్యక్రమం

నేరేడుచర్ల, ఆగష్టు 28/నిజం చెపుతాం న్యూస్: 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 88 వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 28.08.2025 గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 04,12,13వ వార్డులలో తడి చెత్త %d% పొడి చెత్త మీద అవగాహనకొరకుటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %d% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 04,12,13వ వార్డులలో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 04,12,13వ వార్డులలో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటడం జరిగినది. 05వ వార్డులోని నర్సయ్యగూడెం నందు వాటర్ ట్యాంక్ క్లీన్ చేయటం జరిగినది.



ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు, ప్రజ ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం


డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం హుజూర్ నగర్ ఆగస్టు 28 నిజం చెపుతాం న్యూస్ డి ఎస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూరక్త దానం ప్రాణ దానం తో సమానమనిఈ రోజు మీరు దానం చేసే రక్తంరేపటి జీవితాన్ని కాపాడుతుందిదగ్గుపాటి సుశీల రాజారత్నం డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవత్వం చాటుకున్న అనంతరం ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు మాట్లాడుతూ పట్టణానికి చెందిన త్రివేణి పేషెంట్ కి రక్తం అవసరం కాగా పేషంట్ బాధితులు దగ్గుపాటి బాబురావు కి ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి .పట్టణానికి చెందిన మేళ్లచెరువు



ముక్కంటి అన్న కి ఫోన్ చేసి విషయం తెలియపరచడంతో ముక్కంటి అన్న వెంటనే హాస్పిటల్ కి వెళ్లి బి పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది ఇప్పటికే 58 సార్లు రక్తదానం చేసినమేళ్లచెరువు ముక్కంటి అన్న కి డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలురక్తదానం చేసే వ్యక్తికి వైద్యు సంరక్షణలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు ...సాధారణంగా ఒక వ్యక్తి నుండి 300 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారన్నారు...ఈ రక్త దానంతో అత్యవసర పరిస్థితిలోని రోగికి, ప్రమాద ఘటనల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా వారిని బతికించ వచ్చన్నారు...ప్రమాదాల్లో చాలామందికి సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

# పల్లెల్లో వేడెక్కుతున్న స్థానికం...

**- గ్రామాల్లో ఎన్నికల సందడి షురూ..**
**- రసవంతంగా సాగనున్న ఎన్నికల పోరు**
**- ఖద్దరు చొక్కాల మోజు..**
**- ఏమీ లేదని తప్పించుకుంటున్న సీనియర్లు**
**- గ్రామీణ రాజకీయాల్లో వేడెక్కుతున్న రాజకీయం**
**- వినాయక ఉత్సవాలపై యువజన సంఘాలకు లోకల్ లీడర్ల భరోసా**



నాగారం ఆగస్టు 28. నిజం చెపుతాం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ కోసం ఆశావాహులు ఆత్రుతంగా ఎదురుచూస్తున్నారు. అయితే ఎన్నికల హడావుడి ఇప్పటికే గ్రామానికి తాకింది. సర్పంచ్ పదవి నుండి జడ్పిటిసి టికెట్ల కోసం ఆశావాహులు తెరవెనక నుండి తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఖర్చుకు వెనకాడకుండా నాయకుల మెప్పు కోసం ఆర్భాటాలకు వెళ్తున్నారు. ఈ రాజకీయ హడావుడిలో యువతరం ఖద్దరు చొక్కాలపై మోజు పడుతుండగా, అనుభవజ్ఞులైన కొందరు మాత్రం దూరం ఉంటున్నారు. సర్పంచ్ పదవికి పోటీపడుతున్న ఆశావాహులు ప్రజల దృష్టిలో పడడానికి కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం తీసుకోవడమే ప్రధాన లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం నాయకులను కలవడం, వారి వెంట తిరగడం, గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాక, వ్యక్తిగత సమస్యలకు అండగా నిలుస్తున్నారు, వినాయక ఉత్సవాలపై యువజన సంఘాలకు లోకల్ లీడర్లు ఆర్థికంగా భరోసానిస్తూ, ఆశావాహులు తమ పార్టీ నాయకుల దృష్టిలో పడడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు

# ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

నాగారం ఆగస్టు 28. నిజం చెపుతాం నాగారం మండలంలోని మూసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేసినట్టు ఎంపీడీవో కే మారయ్య తెలిపారు. గురువారం నాగారం గ్రామపంచాయతీలో ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వార్డ్ మరియు సర్పంచ్ ఎలక్షన్లకు సంబంధించిన ముసాయిదా జాబితాను అన్ని గ్రామాలలో ప్రచురించడం జరిగింది. జాబితాలో, వార్డుల్లో ఏమైనా తప్పులు ఉన్న 30-8-2025 గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సిబ్బంది మల్లయ్య, నాగయ్య పాల్గొన్నారు




# సుంకిని గ్రామస్తులు సురక్షిత ప్రాంతానికి వెళ్లాలి

**- సబ్ కలెక్టర్ సూచన**

పోతంగల్ /కోటగిరి :ఆగస్టు 28 కోటగిరి( నిజం చెపుతాం ) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సబ్ కలెక్టర్ తెలిపారు. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో గురువారం సబ్ కలెక్టర్ పరిశీలించారు. వరద నీరు వస్తుండడంతో గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. వరద నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ముందువస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. సురక్షిత ప్రాంతంలో మీకు కావాల్సిన సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. పోతంగల్ తహసిల్దార్ గంగాధర్, సీఐ కృష్ణ,కోటగిరి ఎస్సై సునీల్ ఉన్నారు.




# కోతకు గురైన బీటీ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 28(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం ర్యాకల్ పరిధిలోని చల్లగిది తాండ పంచాయతీ పరిధిలోని బీటీ రోడ్డుకు కోతకు గురైనా రోడ్డును ఎమ్మెల్యే సంజీవరెడ్డి గురువారం రోజు పరిశీలించి రవాణా వ్యవస్థ చక్కదిద్దాలని పై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్. రమేష్ చౌహన్ మాజీ ఎంపీపీ. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.బీ రాజు. పరుశరామ్. సురేష్ , తండా పెద్దలు. పంచాయతీ సెక్రటరీ మిస్కిన్ తదితరులు పాల్గొన్నారు.




# ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 28(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో పెద్ద చెరువు నుండి వస్తున్న వరద తకిడికి ముంపుకు గురైన వరి పొలాలను గ్రామస్తులతో కలిసి గురువారం రోజు పరిశీలించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటుమండల యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,బురుగుపల్లి సత్యం, బురుగుపల్లి సాయిలు, వడ్ల బ్రహ్మం, మైకోటి కేసయ్య, ఏసు, ఆవుటి దుర్గమ్మ ,ఆవుటి నరసింహులు, చాకలి గోపాల్, గైని ప్రశాంత్, గైని అశోక్, సంతుగొండ, తదితరులు ఉన్నారు.



# అంబర్పేట్ లో గణపతికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్

అంబర్పేట్: జూలై 28( నిజం చెపుతాం ) ఈరోజు అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా లోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథునికి మొదటిరోజు దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేవస్థాన కమిటీ సభ్యులు మరియు మిత్రులతో కలిసి మొదటి రోజు మహాగణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు,ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పశువుల కాపరిని కాపాడిన నిర్మల్ పోలీస్

**- పట్టణం లోని బంగల్ పేట చెరువు లోతట్టు ప్రాంతాన్ని స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్ట్ 28 (నిజం చెపుతాం) నిన్నటి నుండి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని బంగల్ పేట్ చెరువు లోతట్టు ప్రాంతాన్ని స్వయంగా పర్యవేక్షించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో రెండు రోజులు కూడా భారీ వర్షాల సూచన కారణంగా ప్రజలందరు చాలా జాగ్రతగా ఉండాలన్నారు.చెరువులోకి మత్స్య కారులు ఎవరు చేపలు పట్టడానికి చెరువులోనికి దిగకూడదు అని, మళ్ళీ అనవసరంగా ఎవరు కూడా ఇళ్ళల్లో నుండి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.



# కొలువుదీరిన.. గణనాథుడు...

**-స్వామివారికి ప్రత్యేక పూజలు**

చర్ల ఆగస్టు 28 (నిజం చెపుతాం) వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని విఘ్నేశ్వర నవరాత్రుల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ గ్రామాన స్వామివారి మండపాలు భుదవారం వెలిచాయి. ఉదయం గంటల నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించిచారు.అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు మహిళలు ఇండ్లలో విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



# మధ్యతరహా ప్రాజెక్టుకు..భారీ వరద నీరు..

**- 24. గేట్లు పూర్తిగా ఎత్తివేత**

చర్ల ఆగస్టు 28 (నిజం చెపుతాం) మండలంలోని పెద్ద మెడిసిలేరు మధ్యతరహా ప్రాజెక్టు భారీగా వరద నీరు చేరుకుంది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడని ధ్రుని ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరుపు వానలకు చతీష్ గడ్ లోని చింత వాగు రోటింత వాగు చీకటి వాగుల నుండి భారీగా వరదనీరు తాలి పేరు ప్రాజెక్టుకు చేరుకుంది దీంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై తాలి పేరు 25 గేట్లగాను. 24. గేట్లు పూర్తిగా ఎత్తివేసి 32.885 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలి వేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుండి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో. 30.815 క్యూ చెక్కుల వరద నీరు చేరుతున్నట్లు ఏఇ. సంపత్ బాబు తెలిపారు




# భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ మద్దెల రమాదేవి**



బోనకల్,ఆగస్టు 28:నిజం చెపుతాం మండలం లో బుధవారం నుండి (4) నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందనీ.కావున బోనకల్ మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు,వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గానీ,పశువులు, గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని,పాత ఇండ్లలో,కూలిపోయే ఇండ్లలో ఉన్న వారు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామల ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీడియా ద్వారా తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# సుందరయ్య నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు


**- గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**
**- విగ్రహ దాత మేదరమెట్ల యాదగిరి**
**- లడ్డు దాత రామరాజుల నగేష్**
**- అన్నదాత తాళ్లపల్లి యాదగిరి గౌడ్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్టు 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్‌లో ఈ ఏడాది వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.విగ్రహ దాత మేదరమెట్ల యాదగిరి%-%లక్ష్మి దంపతులు ప్రతిష్ట చేసిన గణనాథుడిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రదీప్ అయ్యగారి చేత పూజా కార్యక్రమాలు ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణల మధ్య వినాయకునికి మహానైవేద్యం సమర్పించారు. లడ్డూలు, కొబ్బరికాయలు, తంబూలం, పూలతో భక్తులు ఆ వినాయకుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సుందరయ్య నగర్ వాసులు కోరుకున్నారు వినాయకుడు లడ్డు దాత రామరాజుల నగేష్, అన్నదాత తాళ్లపల్లి యాదగిరి గౌడ్%-%రజిత దంపతులు, రాహుల్ గౌడ్%-%అమూల్య దంపతులు ప్రత్యేక సేవలు అందించి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సుందరయ్య నగర్ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మండపం సందడిగా మారింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో గణపయ్యకు పూలతోరణాలు, ఆకులతో అలంకరణలు చేసి భక్తి వాతావరణాన్ని మరింత మధురంగా తీర్చిదిద్దారు.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు నీటి పంపిణీ చేశారు. అదేవిధంగా ఇంటింటికి ప్రసాదం ప్యాకెట్లు పంపిణీ చేయడం ద్వారా ఆనందాన్ని పంచుకున్నారు.సుందరయ్య నగర్ అంతటా వినాయకుడి నామస్మరణలతో మారుమోగాయి ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు మేదరమెట్ల యాదగిరి నిజం న్యూస్ రిపోర్టర్ అక్కినపల్లి సత్యనారాయణ నక్క సురేష్ రాహుల్ గౌడ్ సెంట్రింగ్ ప్రసాద్ బంటి వినయ్ ఎడారి శీను యాదగిరి గౌడ్ కుంట లక్ష్మణ్ ఎస్ ఆర్ కె స్కూల్ శ్రీనివాసరావు చక్రధర్ అశోక్ బంకు శివ మధుసూదన్ రెడ్డి మహేష్ బొబ్బి రవి సాత్విక్ ధర్మ తేజ మున్నా సాయి వికాస్ నితిన్ బబ్బులు శివ నాగరాజు వంట మాస్టర్ సంగయ్య డెకరేషన్ మడకం బంకు సంతోష్ వెంకటేశ్వర్లు మహిళలుఇటికాల మాధవి సుధా మాధవి మేదరమెట్ల లక్ష్మి గ్యాస్ రమా అనిత రజిత రమ కృష్ణా స్టూడియో దేవి బెంగళూరు బేకరీ అక్షిత కేతినేని రేణుక అక్కినపల్లి మునేశ్వరి అశ్విని భవాని మంజుల లక్ష్మి సూర్య కళ సౌజన్య భవ్య శ్రీ బుడ్డి మహిళలు పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా**
**- భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం**
**- అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి**
**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్పు బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉ ంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడి.. సిపిఐ పార్టీలో కొనసాగుతాం

**-సిపిఐ పార్టీలో 10 కుటుంబాలు చేరిక**



చర్ల ఆగస్టు 28 (నిజం చెపుతాం) మండలంలోని. పెదమిసులేరు పంచాయతీలోని. బెస్త కొత్తూరు. గ్రామానికి చెందిన పది కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి తిరిగి మళ్లీ సిపిఐ పార్టీలో కొనసాగుతున్నట్లు మునిగెల రామారావు. జీడిగుంట బుల్లెబ్బాయి. దొడ్డి మల్లన్న గురువారం . గతంలో రాంప్రసాద్ ఉన్న పరిచయాల వలన ఆయన పిలిస్తే వెళ్ళగా మాపై మా అనుమతి లేకుండానే మా మెడలో బిఆర్ఎస్ కండువాలు వేసి సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరినట్లు ప్రకటనలు ఇచ్చారని. ఆ పార్టీ పద్ధతులు నచ్చక సిపిఐ పార్టీలో చేరుతున్నామని సిపిఐ పార్టీలోనే కొనసాగుతామని అన్నారు సిపిఐ శాఖ కార్యదర్శిగా నన్ను కొనసాగించాలని మునిగెల రామారావు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జండా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలలో చేరిన వారిలో జీడిగుంట బుల్లబ్బాయి, దొడ్డి మల్లన్న, మునిగెల పద్మ. మునిగెల సాయి. శ్రీనివాస్ గోపాలకృష్ణ. హరి. బట్ట సీతమ్మ. వాసంతి. తదితరులు ఉన్నారు కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల కార్యదర్శి నూప పోతయ్య. సహాయ కార్యదర్శి లు, కోటి ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. పాలంచ రామారావు. పాలెం సత్యనారాయణ. ఆంద్రు వామనరావు. కోడి రెక్కల రాజారావు. ఆవుల వెంకట్ రెడ్డి. మునిగెల శ్రీనివాస్. గోపాలకృష్ణ. పవన్. హరిబాబు. వసంత్. ప్రశాంత్. గణేష్ తదితరులు పాల్గొన్నారు

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో... మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు :ఆగస్టు 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థిని పురస్కరించుకుని మండల ప్రజలకు ఉచితంగా మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. బుధవారం పూలమార్కెట్ వద్ద 125 విగ్రహాలు వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా వీటిని పంపిణీ చేయగా, ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ... ప్రతి ఏటా పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ను నియంత్రించాలనే ఉద్దేశంతో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది దానిని కొనసాగించి ప్రజలందరూ ఆనందంగా జీవించాలని వారి ప్రయత్నాల్లో విఘ్నాలు తొలగాలని ఆకాంక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బండారు నర్సింహారావు, వనమా రామకృష్ణ, కడవెండి విశ్వనాథ గుప్తా, చిట్టూరి శేషుబాబు, సముద్రాల కృష్ణమూర్తి, చిత్తలూరి రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# పంచాయితీ బోర్డ్ పై ఓటర్ జాబితాలు

**- ప్రజలకు అభ్యంతరములు ఉన్న యాడల అధికారులకు తెలపండి**



బోనకలు ఆగస్టు 28 నిజం చెపుతాం గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు.2025ను పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం గురువారం బోనకల్లు మండలములోని 22 గ్రామ పంచాయతీలలో,మండల పరిషత్ కార్యాలయము, బోనకల్లు నందు వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల ముసాయిదా జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యర్యములో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల నందు ప్రచురణ చేయనైనది ,మండల పరిషత్ కార్యాలయమునందు ఎంపీడీవో,సిబ్బంది ఆధ్వర్యములో నోటీసు బోర్డుల నందు ప్రచురణ చేయనైనది.ప్రచురణ చేసిన ఫోటో ఓటర్ల జాబితాలపై ,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై గ్రామ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.30.08.2025 వరకు సంబంధిత గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసినదిగా ఎంపీడీఓరమాదేవి తెలియపరిచారు.

# అలరించిన భక్తి-తాళ నృత్యం...

**- ప్రతి ఉత్సవంలో భక్తులు నేర్చుకుని పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు.**



భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: నిజంచెబుతాం చెప్తాం చెప్తాంజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఈ నృత్యాన్ని స్వచ్ఛందంగా నేర్చుకొని, వినాయక చవితి సందర్భంగా భద్రాచలంలోని బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన భద్రాద్రి కా మహారాజ్ వినాయకుడి మండపంలో ప్రదర్శించినందుకు కళాకారులను, యువతను అభినందించారు. భక్తి భావనను ప్రేరేపించడం, యువతలో సాంప్రదాయ విలువలను పెంపొందించడం కోసం భక్తి తాళ నృత్యం దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. 'పావళి నృత్యం', మహారాష్ట్ర వార్కరి సంప్రదాయం లోని టాళ్%-% మృదంగ జుగల్బండి ఆధారంగా ఉన్న ఈ నృత్యాన్ని జిల్లాలోని యువత, కళాకారులు కలెక్టర్ సూచన మేరకు స్వచ్ఛందంగా నేర్చుకుంటున్నారు. భద్రాచలంలోని మండపంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం ఈ నృత్యం ప్రదర్శించగా, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా పాల్గొని పూజలు చేసి భక్తులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొని పావలి నృత్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి మహారాజ్ వినాయక భక్తి మండలి లో ప్రదర్శించిన భక్తి నాట్యం మహారాష్ట్ర సాంప్రదాయం కాదని దేశం యొక్క సాంప్రదాయ నృత్యమని, వినాయక చవితి పండుగ దేశ సంస్కృతి సాంప్రదాయాలను పెంచడాని కి ఇటువంటి కళాత్మకమైన నృత్యాలు శరీరం మొత్తం కదలికలై ఎక్సర్సైజ్ చేసినట్లు అవటమే కాక మన శరీర ఆరోగ్య పరిరక్షణ కు ఎంతో ఉపయోగ పడుతుందని దీనివలన ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఇకపై ప్రతి ఉత్సవంలో ఈ నృత్యం కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరూ స్వచ్ఛందంగా నేర్చుకుని భక్తిశ్రద్ధలతో దీనిని కొనసాగించాలని, ముఖ్యంగా యువత ఈ మార్గంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తద్వారా భావితరాలకు సంప్రదాయాలపై, భక్తిశ్రద్ధలపై మక్కువ పెరుగుతుందని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి మహారాజ్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ం

# అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**
**- జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్ కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్టు 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు,లైజన్ ఆఫీసర్ ఘని, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న

**- మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**




బోనకల్ ఆగస్టు 28 నిజం చెపుతాం బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు,వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.

# దళిత ఉద్యో గి పై దాడి అమానుషం

**- దళితులపై దాడులు చేస్తే సహించేది లేదు**
**ఆగ్రహం వ్యక్తం చేసిన అల్లాడి పాల్ రాజ్**



భద్రాచలం ఆగస్టు 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ నగరంలోని నడిబొడ్డున అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ రాజ్ కుమార్ పై అమానుషంగా కొందరు అగ్ర కుల అహంకారులు దాడి చేసి గాయపరిచిన దానిని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఎంసీ కాలనీ జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున ఉ స్మానియా యూనివర్సిటీ కూత వేటు దూరంలో ప్లాట్ నెంబర్ 12/ 13 / 409 అపార్ట్మెంట్లో నివాసముంటున్న రాజకుమార్ అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ ను కుల దుర హంకారి అయిన హౌస్ ఓనర్ కౌసల్య రెడ్డి అతని అనుచరులు ముగ్గురు శ్రీధర్ రెడ్డి పథకం ప్రకారం కాపు కాసి డ్యూటీ నిమిత్తం ఆఫీస్ కి వెళుతున్న దళిత ఉ ద్యోగి రాజ్ కుమార్ పై విచక్షణారహితంగా దాడి చేసి మొహంపై పిడుగులు గుద్ది 9 కుట్లు పడే విధంగా మృగాళ్ల ప్రవర్తించిన వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇటువంటి దాడులు దళిత ఉద్యోగులపైన జరగటం హేయమైన చర్య అని ఆయన తెలిపారు దళిత ఉద్యోగి పైనే కక్షపూరితంగా వ్యవహరించి వివక్షత చూపించి అతి దారుణంగా గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు ఒక దళిత ఉద్యోగికే రక్షణ లేకపోతే సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిగిన సంఘటన పరిగణలోకి తీసుకొని తక్షణమే దుండగులను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దళితుల పట్ల ఇంకా అగ్రవర్ణాలకి చిన్న చూపు ఉందని వారి చెప్పు చేతుల్లో ఉండేలా ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈ తీరు మార్చుకోకపోతే అగ్రవర్ణాలకు తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు ప్రభుత్వాలు దళితులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని దళితులకు సరైనటువంటి రాజకీయ స్థానం కల్పించలేదని ఆయన వాపోయారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే జరిగిన సంఘటన పై విచారణ చేపట్టి దుండ గులపైన ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నమోదు చేసి ఆయన దళిత పక్షపాతి అని నిరూపించుకోవాలని అల్లాడి పాల్ రాజ్ పేర్కొన్నారు లేని పక్షంలో తెలంగాణ యావత్తు దళిత ఉద్యమాలు లేవ నెత్తు తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వేణు బలరాం జంగం కరుణాకర్ కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యూడిషల్ అదనపు మేజిస్ట్రేట్ గా బాధ్యతలు స్వీకరకరించిన దుర్గా భవాని.

భద్రాచలం ఆగస్టు 28 (నిజంచెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్గా దుర్గాభవాని గురువారం కోర్ట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసా చారి, న్యాయవాదులు పుష్ప గుచ్ఛముతో సన్మానించారు. మేజిస్ట్రేట్ దుర్గా భవాని హైదరాబాద్లో పాఠశాల విద్యను కేంద్రియ విద్యాలయం, గోల్కొండలో పూర్తి చేశారు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేట లో బి.కాం ఆనర్స్ చేశారు.తల్లిదండ్రులు ఇద్దరూ న్యాయవాదులే కావడంతో చిన్ననాటి నుంచే న్యాయరంగంపై ఆసక్తి పెంచుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను వదిలి న్యాయవృత్తిని ఎంచుకొని, మేజిస్ట్రేట్ కావాలన్న సంకల్పంతో ముందుకు సాగారు.తన విద్యా, వృత్తి ప్రయాణంలో గురువులు, ఉపాధ్యాయులు, సహకారం, స్నేహితులు, ముఖ్యంగా కుటుంబ సభ్యుల సహకారం తో ఈ స్థాయికి చేరుకున్నాని మేజిస్ట్రేట్ దుర్గా భవాని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్లోని పెండేకంటి లా కాలేజ్ (మూడు సంవత్సరాల కోర్స్)లో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు.తరువాత హైదరాబాద్లోని వివిధ ట్రయల్ కోర్టులు, హైకోర్టులోనూ తన తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో ప్రాక్టీస్ చేస్తూ, సమాంతరంగా జ్యూడీషియల్ పరీక్షలకు సన్నద్ధమయ్యారు.2022 సెప్టెంబర్ 16న న్యాయవాదిగా నమోదు అయి, క్రమంగా కృషి చేసి, భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్గా నియమితులయ్యారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు జాయింట్ సెక్రటరీ బి.శారద, పేరాల వెంకటేశ్వర్లు, సౌజన్య కార్తీక్. ఇసంపల్లి శ్రీనివాస్,బండారు రమాదేవి,లక్ష్మన్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే,కలెక్టర్,సీ.పీ."



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో సహాయక చర్యల పర్యవేక్షణ"యుద్ధ ప్రాతిపదికనసదుపాయాలపునరుద్ధరణ"అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా.ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్.సాయి.చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉధ్ధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా,బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి.సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు.నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు,కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధ్ధృతి తీవ్రతను అంచనా వేశారు.ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు.ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని,ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే,కలెక్టర్ భరోసా కల్పించారు.వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు,రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు.కాగా, విద్యుత్,తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా,ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్.బృందాలకు,పోలీసులకు సూచించారు. కాగా,వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు,రామడుగు,లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్,సీపీ లు పరిశీలించారు.ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు.వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ

**- షాద్ నగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన- డిఎంఅండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు**



షాద్ నగర్ ఆగస్టు 28 (నిజం చెపుతాం)బీవానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు..గురువారం షాద్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు పెరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల ముందస్తు కేసులను గుర్తించడానికి మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి అంతటా ఇంటింటి సర్వేలు ప్రారంభిస్తామని చెప్పారు.వైద్యం కోసం వచ్చే రోగులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆరోగ్య శాఖను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఈగలు దోమల వల్ల మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాలు వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శాఖ పరిధిలో అందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎక్కడ మందుల కొరత లేకుండా అన్ని సెంటర్లలో మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు పరిసరాల్లో ఎక్కడ నీరు నిలవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో పంచాయతీల సమన్వయంతో ఆరోగ్య కార్యకర్తలు పనిచేసేలా చూసుకుంటున్నామని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఆరోగ్య కార్యకర్తలు ఉంటారని అన్నారు. ముఖ్యంగా పసిపిల్లలు,గర్భిణీలు, వృద్ధులు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకూడదని ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రైవేట్ హాస్పటలను సంప్రదించి అప్పుల పాలు కావద్దని ఇల్లు గుల్ల చేసుకోవద్దని కోరారు. ఈ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు ఐ జి జి, ఐ జి ఎం, ఎలిసా పరీక్షలు చేయించుకున్న తర్వాత అందులో పాజిటివ్ అని నిర్ధారణ అయితేనే డెంగ్యూ కేసుగా వ్యవహరించాలని రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గినంతమాత్రాన డెంగ్యూ కేసులుగా చూడొద్దని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఉచిత టెస్టులు చేయించుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని అన్నారు. ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయకూడదని అలా చేసే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, హాస్పిటల్ సూపరిండెంట్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని రక్షిస్తాం..





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 28(నిజం చెపుతాం)లక్ష్మణ చందా మండలం మునిపెల్లి గ్రామంలో నిన్న వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ సంఘర్షణలో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.

**ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించారు...**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నా, ప్రత్యేక ప్రణాళికతో రెండు బోట్ల సాయంతో బృందాలు అక్కడికి చేరుకొని శంకర్‌ను కాపాడాయని చెప్పారు. అంతకుముందు అధికారులు డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలు, సెల్‌ఫోన్‌ను పంపించి, అతనితో నిరంతరం సంప్రదింపులు కొనసాగించారని కలెక్టర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయగా వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.భారీ వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వాగులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఆలేరు ఆగస్టు 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం నాడు గోలనుకొండ మరియు కొలనుపాక గ్రామాలను సందర్శించి అక్కడి వాగులను పరిశీలించారు.వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున గ్రామ ప్రజలు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రమాద నివారణ చర్యలలో భాగంగా అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని,నీటి మట్టం పెరిగిన సందర్భంలో గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు.గ్రామస్థులు కూడా వాగులను దాటే ప్రయత్నం చేయకూడదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్,స్థానిక అధికారులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించి కుక్కల బెడదని నివారించాలి

**-సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు నిరసన**

**-కార్యదర్శికి వినతి పత్రం అందజేత**



రామన్నపేట ఆగస్టు 28 (నిజం చెపుతాం)మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించి, కుక్కల బెడదను నివారించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బోర్ల నీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటి బోర్లు వేయాలని, కుక్కల బెడదతో అనేకమంది గాయాల పాలవుతున్నారని కుక్కల నివారణకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని, గ్రామంలో డ్రైనేజీల దుర్గంధంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వెంటనే పారిశుద్ధ్యం పై దృష్టి కేంద్రీకరించి, అన్ని వార్డుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే 30న రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర రవీందర్, ఎర్ర కాటమయ్య, అంతటి నర్సింహా, పొట్లచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, బాణాల నవీన్ రెడ్డీ, ఎర్ర రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 29 (నిజం చెపుతాం)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు కార్యక్రమం



రామన్నపేట ఆగస్టు 28 (నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు పోస్టు కార్డుల కార్యక్రమం గురువారం రామన్నపేట పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్, ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, మండల అధ్యక్షులు నోముల శంకర్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా జార ండ్ ప్రభుత్వం తరహాలో ఉద్యమకారులకు 25 వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండే మల్లేశం, గుండ్లపల్లి బాలయ్య, ఆముద శ్రీనివాస్, మోటే అంజయ్య, పోత్కాని అశోక్, ఆళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 28 (నిజం చెపుతాం) సోన్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మండలంలోని కూచన్ పల్లి రోడ్డుతో పాటు, ముంపుకు గురైన పంటపొలాలు పరిశీలించారు. అనంతరం మాదాపూర్ బ్రిడ్జిను పరిశీలించి వరదనీటి ఉధృతికి గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అయిండ్ల భూపాల్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్

యాదగిరిగుట్ట,ఆగష్టు28(నిజంచెపుతాం) మండలంలోని చిన్న గౌరయపల్లి గ్రామానికి చెందిన దావనపల్లి శ్రావణి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి.బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్,కిరణ్,భాను,జయరాములు, మధు,సిద్ధులు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనం ఏర్పాట్లను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 28(నిజం చెపుతాం) భువనగిరి నియోజక వర్గంలోని వాడ వాడలో నెలకొని ఉన్న నవరాత్రులు ఉదయము సాయంత్రం పూజలందుకుంటూ నిత్య అన్నదానాలతో జరుపుకుంటున్న వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. గురువారం భువనగిరి పట్టణ వినాయక ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు నిమజ్జన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు విద్యుత్తు,రోడ్లు, బందోబస్తు మౌలిక వసతులు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడుతూ...గణపతి నవరాత్రోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని భక్తులు మండప నిర్వాహకులు అధికారులు సూచనలు పాటించాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా నిమజ్జనం వరకు వినాయక చవితి పండుగ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాలు పడుతుండడంతో పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు దేవరకొండ నరసింహ చారి,శ్రీశైలం కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాఘనపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వల్లూరు వెంకటేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 28 (నిజం చెపుతాం) గురువారం రోజు ఖిలాఘనపూర్ నూతన ఎస్సై వల్లూరు వెంకటేష్ జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వల్లూరు వెంకటేష్ జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఖిలాఘనపూర్ కు బదిలీపై వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.




# నేటి యువతకు ఆదర్శం- పెండెం సుధీర్ కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 28 (నిజం చెపుతాం) ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ కుమార్ ను ఘనంగా సన్మానించి అభినందించిన గద్వాల కృష్ణ.ఇటీవల ఇస్రో ( భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఐ ఎస్ ఆర్ ఓ) నిర్వహించిన పోటీ పరీక్షల్లో జాతీయస్థాయిలో 51 వ ర్యాంకు సాధించి శాస్త్రవేత్తగా ఎంపికైన సందర్భంగా ఎం.ఈ .ఎఫ్ మరియు ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంగళరావు కాలనీలో వారి నివాసంలో పెండెం సుధీర్ కుమారును ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగులు ఈరోజు కలిసి ఘనంగా సన్మానించి అభినందించారుసన్మాన కార్యక్రమంలో గద్వాల కృష్ణ ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రజల మన్ననలను పొందిన పెండెం నాగన్న 32వ ,వార్డ్ మాజీ కౌన్సిలర్ పెద్ద కుమారుడు పెండెం సుధీర్ కుమార్ జాతీయ స్థాయిలో ఇస్రో నిర్వహించిన పోటీ పరీక్షల్లో 51 ర్యాంకుతో శాస్త్రవేత్తగా ఎంపికై, ఈనాటి యువతకు మార్గదర్శకుడు అయ్యారని కొనియాడారు. ఒకప్పుడు శాస్త్రవేత్తలు అంటే తమిళనాడు,బీహార్, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలను చెప్పుకునేవారు. ఇప్పుడు పెండెం సుధీర్ కుమార్ ఎంపికతో తెలంగాణ రాష్ట్రం మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా నిలవడం మన అందరికీ గర్వకారణమని తెలియజేశారు. నేటి



యువతీ, యువకులు పెండెం సుధీర్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని పట్టుదల, ఆసక్తితో చదివి మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. వనపర్తిని,విద్యపర్తిగా కృషి చేసిన నాయకుల కృషి ఫలితమే ఈనాటి విద్యార్థులకు ప్రగతి బాటైందని తెలియజేశారు. కార్యక్రమంలో బోరెల్లి వెంకటయ్య జిల్లా అధ్యక్షులు, కేశ పోగు కేశవులు రాష్ట్ర నాయకులు, కురుమయ్య కొమ్ము చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, గంధం భగవంతు, సులగిరి వెంకటస్వామి, జి.రాంబాబు మరియు బంకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి...

**- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 28(నిజం న్యూస్)వచ్చే నెల సెప్టెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం పత్రికా ముఖంగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అవ్వాలని ఆర్టీసీ కార్మికులు వందశాతం క్రియాశీలకంగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి అపాయింటెడ్ డేట్‌ను ప్రకటిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసినప్పటికీ ఇప్పటి వరకు అమలు కానందుకు బాధ వ్యక్తం చేశారు. ఆర్టీసీ విలీనం ఇప్పటికే 90 శాతం పూర్తయిందని, ఒక్క కలం పోటుతో 40 వేల మంది కార్మికులు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమైందని, దాని వలన రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు వచ్చాయని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని 6,700 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని వివరించారు. ఒక బస్సులో రెండు బస్సుల మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నా ఓపికతో డ్యూటీలు నిర్వర్తిస్తున్నామన్నారు. తెలంగాణ రైతులకు 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ విలీనంపై మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటించి మీ మాటే శాసనంగా నిరూపించినట్లే, ఆర్టీసీ విలీనంపై కూడా అదే విధంగా మీ మాటే శాసనంగా ఉండాలని కోరారు. ఆర్టీసీ ఆదాయం 2021లో 3,800 కోట్లు, 2025లో 8,700 కోట్లు కాగా, 2026లో 10 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని, లాభాలు వెయ్యి కోట్ల నుండి 1500 కోట్ల వరకు ఉంటాయని తెలిపారు. వేతన సవరణ వల్ల ప్రభుత్వానికి రూపాయి భారం లేకుండా ఆర్టీసీ ఆదాయం ద్వారానే భరించవచ్చని స్పష్టం చేశారు. కాబట్టి వేతన సవరణకు అనుమతి ఇచ్చి, విలీనం పూర్తి చేస్తే ఆర్టీసీ కార్మికులంతా జీవితాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారని గొలనకొండ వేణు విజ్ఞప్తి చేశారు

# ఆర్ఎస్ ప్లాజాలో కొలువుదీరిన గణపయ్య



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 28 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వినాయక చవితి వేడుకలు ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ వేడుకల కోసం ఆర్ఎస్ ప్లాజాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఒక్కరూ ఒకే చోట కలిసి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల ద్వారా అందరిలో ఒక గొప్ప సంతోషం, ఐక్యత భావన పెంపొందిందని వారు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మొదటిరోజు పూజ కార్యక్రమం లో రేసు సత్తిరెడ్డి సునీత, దండు మల్లారెడ్డి ఝాన్సీ, దంపతులు పాల్గొన్నారు గణపతి ప్రతిష్ట విజయవంతం అయింది. పండుగ వాతావరణం, ఆధ్యాత్మిక సందడితో ఆర్ఎస్ ప్లాజా ప్రాంగణం కళకళలాడింది. లడ్డు దాత,విగ్రహ దాత బండి వేణు (లేటు )డాక్టర్, సతీమణి సుధా వారి కుమారుడు అరుణ్. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు శ్రీపాల్ రెడ్డి విసరపు, కరుణాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి,దువుగుంట్ల వేంకన్న, పాముల సురేష్,నాగరాజు, రాంబాబు, వెలమ రెడ్డి కరుణాకర్ రెడ్డి, సాగర్, శ్రీనివాస్,దోమ శ్రీను, యాదగిరి,, సోమి రెడ్డి, నిరంజన్ రెడ్డి,కృష్ణమూర్తి,సురేష్, కార్తీక్,మహేష్,మరియు శ్రీ సాయి మార్కెటింగ్ ఏజన్స్ మార్కెటింగ్,

# భక్తి శ్రద్ధలతో గణపతి తొలి రోజు పూజా కార్యక్రమం

**- విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ, నర్సంపేట**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 28(నిజం న్యూస్)మల్లంపల్లి రోడ్డు (యెస్ బ్యాంక్ గల్లీ)లోని విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి స్వామివారి తొలి రోజు పూజా కార్యక్రమాన్ని వేదమంత్రోచ్ఛారణల నడుమ భక్తిశ్రద్ధలతో జరిపారు. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు వినాయకుని దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళా సోదరీమణులు, గణేశ్ భక్తులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# బాలసదనం నుండి పారిపోయిన నలుగురు మైనర్ బాలికలపై

**- కేసు నమోదు:- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్,క్రైమ్ రిపోర్టర్, ఆగస్టు,28 (నిజం న్యూస్)తేది: 28-08-2025, గురువారం, మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి: మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనంలో వివిధ కేసుల్లో కౌన్సిలింగ్ కొరకు వచ్చిన నలుగురు మైనర్ బాలికలు నిన్న అనగా తేది: 27-08-2025, బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో నైట్ డ్యూటీలో ఉన్న అటెండర్ జయమ్మను తిట్టి, చేతులతో కొట్టి రూమ్ తాళం, మెయిన్ గేట్ తాళాలు మరియు తన యొక్క సెల్ ఫోన్ గుంజుకొని బాలసదనం నుండి పారిపోయారని బాలసదనం సూపరింటెండెంట్ గూడూరు ధనలక్ష్మి గారు ఇచ్చిన పిర్యాదుపై బాలసదనం నుండి పారిపోయిన నలుగురు మైనర్ బాలికలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.ం

# గణేష్ పూజలు ఎస్పి,డి.ఎస్.పి..

జడ్చర్ల ఆగస్టు 28 (నిజం చెపుతాం) గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు మున్సిపాలిటీ బాబి స్ట్రీట్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి గణేష్ మంటపానికి పూజలు చేసిన జిల్లా ఎస్పీ జానకి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సీఐ కమలాకర్ ఈ కార్యక్రమంలో భాబి స్ట్రీట్ బజరంగ్ దళ్ సభ్యులు ద్వారక సునీల్ తదితరులు పాల్గొన్నారు



# పెద్ద చెరువుకి గండి...

**- శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజన రైతుల డిమాండ్**

గోవిందరావుపేట ప్రతినిధి జులై 28 (నిజం చెపుతాం)గోవిందరావుపేట మండలం రంగాపురం గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాను పెద్ద చెరువు గండి పడి అలుగు కొట్టుకపోయింది చెరువు కింద సాగు చేస్తున్న సుమారు ఎనబై నుండి వంద ఎకరాలు అకాల కాల వర్షానికి వరి పంట నష్టం వాటిల్లింది అని గిరిజన రైతులు వాపోయారు ఇదిలా ఉండగా గత సంవత్సరం వర్షాలకి గండి పడితే సుమారు మూడువందల ఇసుక బస్తాల తోటి రైతులే సొంతంగా గండి పూడ్చుకున్నారు ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు పూర్తిగా గండి పడి అలుగు కొట్టుక పోయింది ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువు గండి పూడ్చి శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గిరిజన రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు వాసం కన్నయ్య,వంక లక్ష్మీనారాయణ, వట్టం నాగేందర్, భూక్య తిరుపతి. తదితరులు పాల్గొన్నారు



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీలో వినాయక పూజ కుటుంబ సమేతంగా పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్ల ఆగస్టు 28, (నిజం చెపుతాం) జడ్చర్ల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీ క్లబ్ రోడ్ లో వినాయక చవితి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కుటుంబ సమేతంగా పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కాలనీ వాసుల ఆత్మీయత, పండుగను ఘనంగా నిర్వహించిన తీరు తనను ఎంతో ఆనందపరిచిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తాయని, ముఖ్యంగా యువత వాటిని



కొనసాగించాలని సూచించారు. అనంతరం కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ని మరియు కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు.

# విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయం

తొర్రూరు ఆగస్టు 28(నిజం చెప్పుతాం) విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని, బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల వర్ధంతి సందర్భంగా న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో అమరుల చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో భాష్ప వాయువును ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు నేలకొరిగారని గుర్తు చేశారు. పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకుని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలకు ఉన్నదన్నారు. నేడు అదే రీతిలో కేంద్ర ప్రభుత్వం



విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అవారి శ్రీను, పాశం కొమురయ్య, శివరాత్రి ఎల్లయ్య, సందీప్, దిలీప్, బొల్లం వెంకన్న, ముత్తయ్య, పాశం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు,క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ ఇమేజింగ్ సెంటర్లకు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై.. అవగాహన సదస్సు

రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్) పెద్దపల్లి, మంథని,ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలో నిర్వహించుచున్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్,డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లు,డయాగ్నో స్టిక్,ఇమేజింగ్ సెంటర్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లోని, సమావేశ మందిరం లో నిర్వహించామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఆసుపత్రులలో బయో జీవ వ్యర్థాల నిర్వహణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం మరియు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే పూర్తి భాధ్యత అని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన వెంకట రమణ ఇన్సినిరేటర్ ఏజెన్సీ ద్వారా ఈ వ్యర్థాలను డిస్పోజ్ చేయాలి అని అన్నారు.ఇందుకు రెడ్, బ్లూ,ఎల్లో రంగుగల బిన్ లను వాడాలి,వీటితో పాటు, పంక్చర్ ప్రూఫ్ కంటైనర్లను కూడా నిడిల్స్,పగిలిన ఇంజక్షన్ గాజు ముక్కలు వేయుటకు వాడాలి అని అన్నారు. ఏజెన్సి మరియు ఆసుపత్రుల యజమాన్యంల ఫీడ్ బ్యాక్ తీసుకొని గ్యాప్ లను గుర్తించి ఏజెన్సికి మరియు యజమాన్యానికి సూచనలు చేశారు. ఏజెన్సీ తో టై అప్ రిజిస్ట్రేషన్ గడువు మూడు నెలల ముందే ఫీజు చెల్లించి రిన్యూవల్ చేసుకోవాలి అని అన్నారు.ఏయే రోజులలో ఈ వ్యర్థాలను ఏజెన్సీ వారు సేకరించే వివరాలు నమోదు చేయుటకు ఆసుపత్రి యాజమాన్యం లాగ్ బుక్ నిర్వ హించాలి అని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది మారినప్పుడు వారి వివరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంనకు తెలియజేయాలి అని అన్నారు.కొత్తగా వచ్చిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు.ఏజెన్సి వాహనాలను ట్రాక్ చేయుటకు జి పి ఎస్ ట్రాకింగ్ వివరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారికి ఇవ్వాలని ఏజెన్సీ వారిని కోరారు. డాక్టర్లు వారి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు.ఆసుపత్రిలో ఎక్కడైతే బయో వ్యర్థం ఉత్పత్తి అవుతుందో అక్కడనే సెగ్రిగేషన్ చేసి (వేరుపరచి) ఈ వ్యర్థాలను ఆయా కలర్ కోడెడ్ బిన్ లలో వేయాలి అని అన్నారు. ఈ బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపల్ బిన్ లలో వేయకూడదు అని అన్నారు.అలా వేసినచో మున్సిపల్ సిబ్బందికి,ప్రజలకు ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఉంటాయి. ఇలా ఎవరైనా చేసిన యెడల,వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**నీలం...**

వాడిన మెడిసిన్ వయల్స్ మరియు ఆంపుల్స్ మెటాలిక్ బాడీ



ఇంప్లాంట్స్ మొదలగునవి.తెల్లని మరియు రంధ్రముపడని డబ్బా: పదునైనవి ఆపరేషన్ చేసేటప్పుడు వాడి పారేసే సూదులు, బ్లేడ్లు,బటర్ సూదులు, లాన్సెట్స్ మొదలగునవి.1% సోడియం హైపోక్లోరైట్ ద్రావణం నిండి ఉంచాలి.

**బయోమెడికల్ వ్యర్థాల సేకరణ...**

నర్సింగ్ సిబ్బంది వ్యర్థపదార్థాల కవరు 3/4 వంతు వరకు నిండి తర్వాత గట్టిగా కట్టెటట్లు చర్యతీసుకోవాలి. పదునైన వ్యర్థాలు వుంచే డబ్బాలను వ్యర్థాలు పారవేసిన తరువాత తిరిగి ఉపయోగించుకోవచ్చును.వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలలో ఎక్కువ వ్యర్థాలు నిల్వ కాకుండ చూసుకోవాలి.డబ్బాలలో వ్యర్థాలను పారవేసిన తర్వాత తిరిగి అదే రంగు గల కవరులను డబ్బాలలో అమర్చుకోవాలి.

**బయోమెడికల్ వేస్ట్ నిల్వచేయునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు..**

నిల్వ ఉంచే ప్రదేశం తప్పనిసరిగా చొరబడటానికి వీలులేని విధంగా, మురుగునీటిని బయటకు పంపేవ్యవస్థతో గట్టినేలను కలిగి ఉండి, సులువుగా శుభ్రపరుచుటకు మరియు అంటు రోగాలు వ్యాప్తిచెందకుండా ఉండాలి.ఈ ప్రదేశానికి సరైన నీటి వసతి కలిగి ఉండి శుభ్రము చేయుటకు అనుకూలంగా ఉండాలిఇతరులు, జంతువులు,కీటకాలు, పక్షులు రాకుండా ఈ గదిని తాళంవేసి ఉంచాలి.ఈ గది వ్యర్థాలు సేకరించే వాహనాలు రావడానికి అనుకూలంగా ఉండాలి.ఈ గదికి సూర్యకాంతి సోకకుండా ఉండాలి.ఈ కార్యక్రమంలో.. పెద్దపల్లి,మంథని, ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలోని ఆసుపత్రులు,క్లినిక్ లు,ల్యాబ్ లు,డెంటల్ క్లినిక్ లు మరియు స్కానింగ్ కేంద్రాల డాక్టర్స్, యాజమాన్యం, సిబ్బంది మరియు వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు...

డిండి ఆగష్టు28 నిజంచెపుతాం: డిండి మండల పరిధిలోని గోనకల్ గ్రామపంచాయతీ లో ఘనంగా ముత్యాలమ్మ కు బోనాలు అంగరంగ వైభవంగా బ్యాండ్ మోతలతో ,డిజె సౌండ్ లతో, డప్పు చప్పులతో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు ముత్యాలమ్మ తల్లి కి మహిళలు పెద్దసంఖ్యలో బోనాలు ఎత్తి దేవతకు సమర్పించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ,మహిళలు, యువకులు బాలబాలికలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో కొలువు దీరిన బొజ్జ గణపయ్య..

శేరిలింగంపల్లి, ఆగస్టు 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లు తున్న శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయంలో బుధవారంరోజు కొలువు దీరిన బొజ్జ గణపయ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ముదిరాజ్ ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహారాజ్ , నాని పంతులు లు స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. విఘ్నాలు తొలగించి విజయాలు అందించే గణపతి



నవరాత్రుల కార్యక్రమంను శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయం లో నిర్వహిస్తున్నాం అని. భక్తులు తాము తలపెట్టె కార్యాలలో విఘ్నాలు తొలగించి విజయాలను అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందాలని ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

# భారీ వర్షాలు, వరద ముప్పు నేపథ్యంలో భద్రతా చర్యలు..

చందుర్తి ఆగస్టు 28(నిజం న్యూస్): చందుర్తి మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు చందుర్తి ఎస్ఐ జె.రమేష్ , సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు కలిసి మల్యాల, మూడపల్లి, తిమ్మాపూర్, ఎంగల్ గ్రామాలను సందర్శించారు. కల్వర్టులు, వాగులు వద్ద వరద ముప్పు ఉండటంతో బారికేడ్లు, తాడులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బందిని నియమించి, పహారా కట్టేలా సూచనలు ఇచ్చారు. గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరూ



అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సింగపూర్‌లో వినాయక చవితి వేడుకలు

చందుర్తి ఆగస్టు 28(నిజం న్యూస్):సింగపూర్ దేశం లో ఎస్ టి ఎస్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ పీజీ హాల్ లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారు అందరూ ఒకచోట చేరి వినాయకుని పండుగ జరుపుకున్నారు. అనంతరం వినాయకునికి వేద పండితులతో పూజా కార్యక్రమం జరిపించి ఆ తర్వాత తీర్థ ప్రసాదం భక్తులకు సొసైటీ వారు అందజేసారు. సుమారు 400 మంది ప్రవసా భారతీయ దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్ ప్రెసిడెంట్ బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి.జ్యోతిష్య రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నగేష్,సుప్రియ, స్వాతి,అనిల్,కోటిరెడ్డి,మహేష్, కాశిరెడ్డి జనార్దన్ రెడ్డి సమ్మయ్య



బైరి రవి ముదిరాజ్, పెద్ది శేఖర్ రెడ్డి, రాజేందర్, సత్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసిన బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు

గూడూరు ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెబుతాం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను క్యాంప్ కార్యాలయంలో గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... పేదలు, గిరిజనులు అధికంగా ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, అర్హులు అధికంగా ఉన్న నేపథ్యంలో మరికొన్ని ఇండ్లు కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణపల్లి గ్రామంలో చేపడుతోందని, ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాన్ని



ఎమ్మెల్యే సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి శ్రీనివాస్, పూణెం యాకయ్య, బత్తుల రామన్న, జున్నూరి వెంకన్న, పబ్బోజు యాకాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడలేని బదిలీలు మాడ్గుల మండలంలో ఎందుకో?

**- ఆ కార్యదర్శి దురుసు ప్రవర్తన తోనే బదిలీయా?**

**- ఆయన పనితనం నచ్చక ఉన్నత అధికారులు బదిలీ చేశారా?**

**- కాంగ్రెస్ లోని ఓ వర్గానికి అనుకూలంగా లేకపోవడమే ఆయనపై బదిలీ వేటా...**

**- అవును - అవును ఒ వర్గానికి నచ్చకనే ఆయనపై బదిలీ వేటు అంట?...**

మాడ్గుల ఆగస్టు 28(నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో గత ఏడాది కాలంగా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వాజీద్ ఆకస్మిక బదిలీ వెనుక మతలబ్ ఏమిటని మండల ప్రజలు చర్చిస్తున్నారు.ఆ కార్యదర్శి దురుసు ప్రవర్తనతోనే బదిలీ చేయించారా? అధికార పార్టీ నాయకులకు నచ్చక బదిలీ చేయించారా? విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు ఉన్నత అధికారులే బదిలీ చేశారా? అంటే కాదు - కాదు మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో మూడు వర్గాలలో ఓవర్గం నాయకులకు నచ్చకనే బదిలీ చేయించారని మండలంలో చర్చ జరుగుతున్నట్టు సమాచారం. ఏదేమైనాప్పటికీ బదిలీ చేయించడం బాగానే ఉంది ఆయన బదిలీ అనంతరం ఆయన



స్థానంలో మండలంలోని ఇర్విన్ గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ రెడ్డిని ఆగ మేఘాల మీద మండల కేంద్రమైన మాడ్గుల కు బదిలీ చేయించడం ఆ వర్గం నాయకులకు న్యాయమేనా అని ఇర్విన్ గ్రామ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ఆ కార్యదర్శిని ఇర్విన్ నుండి మాడ్గుల కు బదిలీ చేయించిన ఆ వర్గం నాయకులు తక్షణమే స్పందించి ఇర్విన్ గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని లేని యెడల త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఈ విషయంపై ఆ వర్గం నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

శేరిలింగంపల్లి, ఆగస్టు 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం విశేషంగా జరిగింది. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ,అవగాహన కల్పిస్తూ విస్తృతస్థాయిలో ప్రజలకు చేర్చేందుకు ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు యలమంచి ఉదయ్ కిరణ్,రాచమల్ల భాస్కర్ గౌడ్, ఇతరులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజలతో కలిసిమెలిసి, పర్యావరణహిత వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ , చైర్మన్, యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..మనసంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈతరంబాధ్యత, మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం' అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ప్రజల్లో విస్తృతమైన స్పందన రావడం సంతోషకరం" అని తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, రాచమల్ల భాస్కర్ గౌడ్, శరత్, వినోద్ చౌదరి, ప్రసాద్, నాగరాజు, వీరబద్రం,



సుబ్బారావు, బాబు, శంభశివరావు, రాధాకృష్ణ, నాని, పూర్ణ, ఎం.ఆర్.కె. చౌదరి, హనుమంత్, సంజు, మహేష్, అశోక్, ప్రవీణ్, సాయి యాదవ్, రవి, సోను, దాతు, పండ్యా, సిద్దార్థ్, రతన్ డిజె, శివ, బబ్లు, గజానంద్, విజయ్ మాల్యా, కృష్ణ, సాయి, విశాల్, గౌతమ్, హరి, శ్రవణ్, తులసి చౌదరి, నరేష్, రాజు, పెదబాబు, చిన్నా, అభిజీత్, సంతోష్, పవన్, వంశీ, నాగసాయి, వినోద్, మధు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు



మచిలీపట్నం, ఆగస్టు 28, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో

కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.పట్టణ ప్రజలు ఆనందోత్సాహాలతో వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. వాడ వాడలా చవితి పందిర్లు వేసి ఘన నాదుడిని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.పట్టణంలో పేరుగాంచిన శ్రీ చిట్టి పిల్లారయ్య స్వామి వారి దేవస్థానం లో వినాయక చవితి వేడుకలు నేత్ర పర్వంగా ప్రారంభ మయ్యాయి.ఉదయం స్వామివారికి సహస్ర నామార్చన,పంచామృతాలతో అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి హోమం,పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి.వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని స్వామివారికి రజత కవచ అలంకరణ చేశారు.స్వామివారి దర్శనార్థం భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు.స్వామివారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకొంది.సాయంత్రం ఉమాసహస్ర వైభవం అనే అంశంపై ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కె.ఎస్.ఆర్.హేమంత్ కుమార్ ప్రవచనం చేశారు.అలాగే పట్టణంలోని పలు శ్రీ గణపతి ఆలయాల్లో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# కరెంట్ షాక్ తగిలి ఒకరు మృతి





**- ఇద్దరు పరిస్థితి విషమం ముగ్గురికి స్వల్ప గాయాలు**

పిఠాపురం కాన్స్టెన్సీ యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) ఆగస్టు 28పిఠాపురం నియోజకవర్గ యు కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో పండుగ వేళ విషాదం చోటుచేసుకుంది వాలీబాల్ ఆడుకునేందుకు ఐరన్ పోల్ నిలబెడుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు ఈ పోల్ తాకడంతో ఒక్కసారిగా ఆరుగురు యువకులకు విద్యుత్ షాక్ గురు అవగా ఏడిది చరణ్(19) అనే యువకుడు అక్కడకు అక్కడే మృతి చెందాడు మరో ఇద్దరి పరిస్థితి విషమం, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం కాకినాడ తరలించారు వల్లూరి నగేష్ (27), మడికి నిఖిల్ (18) కి పరిస్థితి విషమం కాగా.విష్ణు,రాజు, తేజ ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు గ్రామస్తులందరూ  చరణ్ యొక్క తల్లిదండ్రులు బోరునా విలపించారు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.

## కేటీఆర్ పర్యటనకు సిద్ధమవ్వండి -భద్రాద్రి నుంచి

# బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన చూపిద్దాం

**-కాంగ్రెస్ పాలన అంటే సెటిల్మెంట్లు - రియల్ ఎస్టేట్ %-% కమీషన్లే"**

**- రైతులను రోడ్డెక్కించిన కాంగ్రెస్ - కష్టాల్లోనూ గులాబీ జెండా ఎగురుతుంది"**

**- నాయకులు మారినా.. కార్యకర్తలే బలం -బీఆర్ఎస్ విజయం ఖాయం"**

**- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే - నేతలు, కార్యకర్తల స్ఫూర్తిదాయక సమావేశం"**

**- రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది**

**- నాయకులే పోయారు... కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్ట్ 28(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో అలవీ కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉ ద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపు హామీలతో మార్పు కావాలి అంటూ అబద్ధపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరెమో సెటిల్మెంట్లు, ఇంకొకరు రియల్ ఎస్టేట్, మరొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదని, వారి ధ్యాసంతా మాజీ సీఎం కేసీఆర్ పేరును తుడిచివేయాలనే కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేస్తున్నారని కానీ కేసీఆర్ పేరును తుడిచివేయడం వారి జేజేమ్మల తరం కూడా కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఛీ... కొడుతున్న ఇంకా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, ఇంకా వారు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఇబ్బందులు పెట్టాలని, జైలులో వేయాలని జపం చేస్తున్నారే తప్ప పాలనపై పట్టు సాధించలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులే పాలనపై పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు కష్టాలు పడుతుంటూ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టాలు వినలేని దౌర్భాగ్యస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు మనవే.స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారని వారు తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10, 11న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గం వారీగా సమావేశాలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రమంతటా మెజారిటీ స్థానాలను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెజారిటీ జెడ్పీటీసీలను గెలిచి జిల్లా పరిషత్ లను గెలవబోతున్నామని వారి సర్వేలో వెల్లడైందని వారు చెప్పారు. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్త కూడా వారి వెంట వెళ్ళకపోవడం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ పైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియదని, కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారని వారందరూ మరీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు ఎందుకు రావడం లేదని, ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నామని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారని మన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేసి, అరెస్టులు చేస్తున్నారని, రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని అయినా కూడా ఏ ఒక్కరూ బెదరకుండా గులాబీ జెండాను వీడకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉ న్నారని వారందరినీ కండ్లలో పెట్టి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ నాయకులే వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని, గత పదేళ్ళలో ఏనాడు కూడా బీఆర్ఎస్ నాయకులు అలా ప్రవర్తించలేదని, వచ్చేది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారందరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.మరణించిన నాయకులకు సంతాపం.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా  పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

# విద్యుత్ ఉద్యమ అమరులకు ఘననివాళి





కాకినాడ, ఆగస్టు 28 (నిజం ప్రతినిధి): 25 ఏళ్ల క్రితం జరిగిన మహత్తర విద్యుత్ ఛార్జీలు వ్యతిరేక ఉద్యమంపై ప్రభుత్వ పైశాచిక మారణకాండలో ఆసువులు బాసిన అమరులకు సిపిఎం పార్టీ ఘనమైన నివాళులర్పించింది. సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చీడిగ విద్యుత్ కార్యాలయం డి6 వద్ద అదానీ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించిన అనంతరం బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలకు త్రిప్పి కొడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ రెండున్నర దశాబ్దాల క్రితం ఇదే ముఖ్యమంత్రి అధికారంలో ఉండి విద్యుత్ రంగంలో వినాశకర ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలు ప్రవేశపెట్టి ఛార్జీలు పెంచితే ప్రజలు తిరుబాటు చేశారనీ, ప్రజా పోరాటంపై బషీరాబాగ్ లో కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టనపెట్టుకుందని దుయ్యబట్టారు. ఆ ఉద్యమం ప్రభావంతో ఇంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచే ధైర్యం పాలకులు చేయలేకపోయారని, ఇప్పుడు మూర త్వంతో ధైర్యం చేసి పెంచేందుకు సిద్ధమయ్యారని ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. విద్యుత్ రంగాన్ని అదానీకి దోచి పెట్టే ప్రయత్నం గత జగన్ ప్రభుత్వం మోడీ సహకారంతో చేస్తే నేడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అనుసరిస్తూ స్మార్ట్ మీటర్లను బిగించేందుకు సిద్ధమైందని, ప్రజలకు భారం కానున్న స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే బద్దలు కొడతామని హెచ్చరించారు. ఈ మేరకు పార్టీ నేతలు ఎఇ ఉ పేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ ప్రతిజ్ఞ చేయించగా సిహెచ్. విజయకుమార్, జెఎస్కె, శ్రీనివాసరావు మాట్లాడారు. సిహెచ్. అజయ్ కుమార్, సూర్యం, వి. చంద్రరావు, ఎ. సుబ్రహ్మణ్యం, రాజా, నాగదేవి, త్రిమూర్తులు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయకుడు మండపాలకు 3 లక్షల రూపాయలు విరాళం

**- జనసేన నాయకులు ఉమ్మడి చిన్న**

పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం ( నిజాం రిపోర్టర్)ఆగస్టు 28పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం కానపాపపేట గ్రామానికి చెందిన 25 వినాయకుడు మండపాల కు మూడు లక్షల రూపాయలు విరాళం అందజేసిన ఉమ్మడి చిన్న గత కొన్ని మాసాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు తమ సొంత నిధులతో చేస్తూ మండలంలోని మరియు గ్రామంలోని ఎంతో మంచి పేరు తెచ్చుకున్న నాయకుడుగా ప్రజల్లో మన్ననలు పొందాడు ఈ కార్యక్రమంలో భాగంగా తమ గ్రామంలో వినాయకుడి మండపాలకు 3 లక్షల రూపాయలు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు గ్రామస్తులు చిన్న యొక్క వర్గీయులు పాల్గొన్నారు



## దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న ఒకరి  కుటుంబానికి

# సానా సతీష్ బాబు ఫౌండేషన్ సాయం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 28 :- కాకినాడ సాంబమూర్తి నగర్ కు చెందిన టీ పళ్ళంరాజు పేద కుటుంబానికి చెందిన వాడు. అతను గత కొన్నేళ్లుగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న అతను భార్యను పోషించడమే కష్టమైంది.. అటువంటి సమయంలో కొంతమంది సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి గత ఏడాది కాలం నుంచి నిత్యావసర సరుకులను ఇంటికి పంపిస్తున్నారు.  ఈ ఏడాది జూలై మూడో తేదీన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న  పళ్ళంరాజు మృతి చెందాడు. వృద్ధురాలైన భార్య రత్నం ఒక్కరితే జీవిస్తుంది.  హరీష్ రత్నముకు గురువారం రెండు  నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆమెను ఆదుకుని సాయం అందేలా కృషి  చేస్తానని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తెలిపారు.. నిత్యవసర సరుకులను ఫౌండేషన్ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ, కృష్ణవేణి ద్వారా అందజేశారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసిన జేసీ రాహుల్ మీనా..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 28 :- కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ..ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల విభజనకి ఏ .దార కొండ గాలికొండ పంచాయతీ ప్రజలు దూరం

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీ కే వీధి మండలం ఆగస్టు 28 రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు మండలాలు విభజన భాగంగా కొన్ని ప్రాంత పంచాయతీల ప్రజలు మండల కేంద్రంగా కావాలని ఆందోళన భాగంగా జీకే వీధి మండలం దారకొండ మండల కేంద్రం కావాలని ఆయా పంచాయతీ ప్రజలు ఆందోళన చేయడం జరుగుతుంది .దారకొండ మండల కేంద్రంగా ఏ దారకొండ గాలి కొండ పంచాయతీలు దారకొండ కలపటం మా రెండు పంచాయతీలు ప్రజలు ఆమోదయోగం లేదు దీనికి కారణం ఏమిటి ఆనగా జీకే మండలానికి మా రెండు పంచాయతీలు అందుబాటులో అందుబాటులో ఉంటుంది .దారకొండ మండల కేంద్రంగా చేయడానికి మా పంచాయతీ ప్రజలు వ్యతిరేకిస్తున్నాము ఇప్పటికే జిల్లాలు విడిపోవడంతో ఆధార్ కార్డులు రేషన్ కార్డులు జిల్లాలో మార్చుకోవడానికి అనేకమైన ఇబ్బందులు సమస్యలు పడుతున్నాము దానీదృష్టిలో ఉంచుకొని ఆలోచించుకోవాలని మా రెండు పంచాయతీలు గూడెం కొత్తవీధి మండలంలోని కొనసాగించాలి .మా ప్రధాన డిమాండ్ .దారకొండ మండలకేంద్రం కావాలన్నా చుట్టూ పక్కల పంచాయతీలు ప్రజలు మండలం కేంద్రం కావాలని చేసిన పోరాటం నికి మేము వ్యతిరేకం కాదు .కాబట్టి దారకొండ మండల సాధన కమిటీ కి మా యొక్క సమస్యలు అర్థం చేసుకొని ఏ .దారకొండ గాలి కొండ పంచాయతీలు దారకొండ మండల కేంద్రంగా చేసిన పోరాటం లో ఏ .దారకొండ గాలి కొండ పంచాయతీ ప్రజలు దూరం అలాగే ఈరోజు ఏ దారకొండ ప్రజలైన



మేమందరం కూడా అన్ని గ్రామాలు ప్రజలు కలిసి మాకు గూడెం కొత్తవీధి మండలం నుంచి మాయొక్క పంచాయితీలకు సుమారు12,14 కిలోమీటర్లు దూరం వుంది.మా పంచాయితీ ప్రజలుఅందరూ నిర్ణయించడం జరిగింది. మా ఏ దారకొండ పంచయితీ గూడెంకొత్త వీధి మండలం లో కొనసాగించాలని ఏ.దారకొండపంచయితీ సర్పంచ్ ముర్ల .సత్యవతి వైస్ సర్పంచ్ ముర్ల.చంటిబాబు పీసా కమిటీ ఉపాధ్యక్షులు చి లకల కృష్ణారావు డిమాండ్ చేశారు 12 గ్రాముల ప్రజలు చిలక లక్ష్మయ్య చంటిబాబు శ్రీనుబాబు పండయ్య చిన్నబ్బాయి ఆనందరావు చిట్టిబాబు పండన్న కృష్ణారావు రాము కొండబాబు కోటేశ్వరరావు నాగమణి అందరూ పాల్గొన్నారు

## నిమజ్జనాల్లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించండి..

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జి.కె వీధి ఆగస్టు 28 మండలంలోని వినాయక నిమజ్జనాలలో ప్రమాదాలు జరగకుండా సరైన జాగ్రత్తలు పాటించాలని రోడ్లపై ఊరేగింపుగా వెళ్లేటప్పుడు వచ్చే వాహనాలు వెళ్లే వాహనాలకు వాలంటీర్స్ నీ ఏర్పాటు చేసుకుని జాగ్రత్తలు పాటించాలని గూడెం కొత్త వీధి ఎస్సై కే.సురేష్ తెలిపారు. నిమజ్జన సమయంలో కాలువల్లో సరైన జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని మద్యం సేవించి అతి ఉత్సాహంతో ఉండే వాళ్ళతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కనుక వారితో జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని ఎస్ఐ సురేష్ అన్నారు.



## పీఎం జన్మన్ గృహాల బిల్లుల త్వరగా మంజూరు చేయండి..

**- హౌసింగ్ అధికారులను కోరిన తెదేప మండల అధ్యక్షుడు,పంచాయతీ కమిటీ అధ్యక్షులు.**

నిజం న్యూస్ జీ.కే వీధి మండలం అల్లూరి జిల్లా ఆగస్టు 28 మండలంలోని పీఎం జన్మన్ గృహాల బిల్లులు త్వరితగతిన మంజూరు చేయాలని మండలంలోని హౌసింగ్ కార్యాలయంలో పీల్డ్ అసిస్టెంట్ ను కలిసిన గూడెం కొత్త వీధి తెదేపా మండల అధ్యక్షుడు కొత్తూరు కొండలరావు మరియు సంకాడ పంచాయతీ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావులు కలిసి గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారుల గోడును తెలిపారు.పీఎం జన్మన్ పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరైనట్లయితే లబ్ధిదారులకు ఎంతో ఊరటగా ఉ




ంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గాలికొండ,ఏ.దారకొండ పంచాయతీలు జీ.కే వీధి మండలంలోనే కొనసాగించాలి

**- తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన గాలికొండ సర్పంచ్ ఎంపీటీసీ**

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆగస్టు 28:మండలాల పునర్విభజన నేపథ్యంలో గాలికొండ మరియు ఏ.దారకొండ పంచాయతీలను గూడెం కొత్త వీధి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ ఆ పంచాయతీల సర్పంచు,ఉప సర్పంచ్లు కె.బుజ్జిబాబు,ఎం. చంటిబాబు గూడెం కొత్త వీధి మండలం తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ రెండు పంచాయతీలు భౌగోళికంగా గూడెం కొత్త వీధి మండలానికి సమీపంగా ఉండటంతో ప్రజలకు అన్ని పరిపాలనా సేవలు సులభంగా అందుతున్నాయి. కొత్తగా ప్రతిపాదిత దారకొండ మండలానికి కలిపితే ప్రజలకు అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముందని, ప్రత్యేకించి రవాణా, ప్రభుత్వ సేవలు, డాక్యుమెంట్ మార్పులు వంటి వాటిలో ఇబ్బందులు ఎదురవుతాయని




వారు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తూ గాలికొండ, ఏ.దారకొండ పంచాయతీలను గూడెం కొత్త వీధి మండలంలోనే కొనసాగించాలని వారు కోరారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసిన జేసీ రాహుల్ మీనా..



కాకినాడ, ఆగస్టు 28 (నిజం ప్రతినిధి): కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్



మీనా మాట్లాడుతూ..ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేష్నలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

**- జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు**





కాకినాడ, ఆగస్టు 28 (నిజం ప్రతినిధి)జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియలకు సహాయ, సహకారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు ..గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటర్ జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం-6, 7, 8 పరిష్కారం, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1000 నుండి 1200 మంది ఉన్న పోలింగ్ స్టేషన్లు 443, 1200 మంది పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను 423 ఉన్నాయన్నారు. వీటిలో సుమారు 400 స్టేషన్లను ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. హేతుబద్దీకరణ ప్రకారం జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలు రానున్నాయని, ప్రస్తుతం జిల్లాలోని 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,40,278 మంది ఓటర్లుగా నమోదైయున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాలను తెలియజేయాలని డీఆర్వో కోరారు. సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సిపి), ఎవివి.సత్యన్నారాయణ (జనసేన)బీ సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), సబ్బారపు.అప్పారావు (బిఎస్పి), పి.శ్రీనివాసు (ఐ.ఎన్.సీ), తోకల వరదరాజు నంబి (ఆప్) పలివెల వీరబాబు (సీపీఎం) ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలి

కాకినాడ, ఆగస్టు 28 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల ధారాలకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతామని వామపక్ష పార్టీల నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా 2000 ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ బషీర్ బాగ్లో జరిగిన విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు గొడుగు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, సిపిఎం కాకినాడ నగర కన్వీనర్ పలివెల వీరబాబులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అప్పటి సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చి ప్రజల పైన భారీగా విద్యుత్ ఛార్జీల భారం వేసినప్పుడు వామపక్షాలు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మకమైన పోరాటం నిర్వహించినట్లు చెప్పారు. ఆ ఉద్యమ పతాక స్థాయిలో 2000 ఆగస్టు 28న హైదరాబాదులో జరిగిన కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల స్ఫూర్తితో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారీగా వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. అదానీ కంపెనీతో జగన్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, సెకి ఒప్పందం, టైం ఆఫ్ ది డే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ లను బిగించడం




ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పప్పు ఆదినారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ భవాని, సాయి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ రఘువులు, గుబ్బల ఆదినారాయణమూర్తి, ఐఎఫ్టియు నాయకులు కె చంటి, వై లోకాంబిక, శ్రీకాంత్, దుర్గా మహేష్, ఎన్ స్వామి, ఎన్ వరలక్ష్మి, ఎం త్రినాథ్, పి ఏసు, త్రిమూర్తులు, సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు జి నాగమణి, రైతు కూలీ సంఘం నాయకులు వై సత్తిబాబు, ఎఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యం, పిఒడబ్ల్యు స్త్రీ విముక్తి నాయకురాలు రెడ్డి దుర్గాదేవి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కెఎస్ శ్రీనివాస్ నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, సూరిబాబులతో పాటు కె వీరబాబు, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, కె సత్తిబాబు, అనపర్తి ఏడుకొండలు, పాలిక రాజేంద్ర ప్రసాద్, సురేష్, రమేష్, భూలక్ష్మి, రాణి, యు సత్యనారాయణ, మంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్రెల బ్రిడ్జిపై నీటి ప్రవాహం... ప్రజలు భయంతో ప్రయాణం

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి, మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆగస్టు 28:గూడెం కొత్త వీధి మండలంలోని జర్రెల పంచాయతీలోని ప్రధాన కేంద్రం వద్ద ఉన్న బ్రిడ్జి ప్రజలకు తలనొప్పిగా మారింది. ఈ బ్రిడ్జి రెండు వీధులను కలుపుతుంది. అయితే వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు బ్రిడ్జిపై నీరు పొంగిపొర్లి ప్రవహిస్తుంది. దీంతో ఈ మార్గాన్ని ఉపయోగించే ప్రయాణికులు తీవ్ర భయంతో ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ బ్రిడ్జిని దాటి మరో రెండు పంచాయతీలకు వెళ్లాల్సిన అవసరం ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల సమయంలో ఈ మార్గం పూర్తిగా నిలిచిపోతుండటం ప్రజల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.పరిస్థితిని పలు మార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు చర్యలు కనిపించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ సైతం పరిశీలన చేసినప్పటికీ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి



అడుగులు వేయకపోవడం బాధాకరమని ప్రజలు తెలిపారు."ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకమునుపే ప్రభుత్వం స్పందించి, ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి" అంటూ స్థానికులు లువాబు లువ్వాబు మత్యారాజు, సాగిన అనిల్ కుమార్, సాగిన ఉపేంద్ర, వండలం బాలరాజు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గాలికొండ,ఏ.దారకొండ పంచాయతీలు జీ.కే వీధి మండలంలోనే కొనసాగించాలి

**- తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన గాలికొండ సర్పంచ్ ఎంపీటీసీ**

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆగస్టు 28:మండలాల పునర్విభజన నేపథ్యంలో గాలికొండ మరియు ఏ.దారకొండ పంచాయతీలను గూడెం కొత్త వీధి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ ఆ పంచాయతీల సర్పంచు,ఉప సర్పంచ్లు కె.బుజ్జిబాబు,ఎం. చంటిబాబు గూడెం కొత్త వీధి మండలం తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావుకు వినతిపత్రం




సమర్పించారు.ఈ రెండు పంచాయతీలు భౌగోళికంగా గూడెం కొత్త వీధి మండలానికి సమీపంగా ఉండటంతో ప్రజలకు అన్ని పరిపాలనా సేవలు సులభంగా అందుతున్నాయి. కొత్తగా ప్రతిపాదిత దారకొండ మండలానికి కలిపితే ప్రజలకు అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముందని, ప్రత్యేకించి రవాణా, ప్రభుత్వ సేవలు, డాక్యుమెంట్ మార్పులు వంటి వాటిలో ఇబ్బందులు ఎదురవుతాయని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తూ గాలికొండ, ఏ.దారకొండ పంచాయతీలను గూడెం కొత్త వీధి మండలంలోనే కొనసాగించాలని వారు కోరారు.